## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:292 | ఆదివారం మే 24, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ప్రధాని మోదీతో అమెరికా విదేశాంగ మంత్రి రూబియో భేటీ

- ప్రధాని మోదీతో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భేటీ
- సేవా తీర్థ్‌లో గంటకు పైగా కీలక చర్చలు
- భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాలపై సహకారం పెంపు
- ఇండో-పసిఫిక్ వ్యూహంపై ఫలవంతమైన చర్చలు
- కోల్‌కతాలో మదర్ థెరీసాకు రూబియో నివాళులు
- మే 26న ఢిల్లీలో జరిగే క్వాడ్ సమావేశంలో పాల్గొననున్న రూబియో
- క్వాడ్‌లో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా సభ్యదేశాలు



నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు చేరుకున్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో.. ప్రధాని మోదీ తో సమావేశమయ్యారు. సేవా తీర్థ్ (పీఎంవో)లో సుమారు గంటకు పైగా వీరి భేటీ కొనసాగినట్లు సమాచారం. భద్రత, వాణిజ్యం, కీలక సాంకేతిక రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని మరింత పెంపొందించడంపై చర్చలు జరిపినట్లు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. అంతేకాకుండా స్వేచ్ఛాయుత ఇండో–పసిఫిక్‌ను ముందుకు నడిపించే మార్గాలపైనా ఫలవంతమైన చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు.

పేజి 2లో ▶

# పదేళ్ల బాలిక హత్యోదంతం..

## స్పందించిన సీఎం విజయ్



మిగతాది 2లో

కోయంబత్తూర్ లోని దుకాణానికి వెళ్లి అదృశ్యమైన 10 ఏళ్ల బాలిక దారుణ హత్యకు గురైన ఘటన తమిళనాట కలకలం రేపింది. ఈ కేసులో పోలీసులు ఇప్పటికే కార్తీక్, మోహన్ రాజ్ అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఘటనను తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తీవ్రంగా ఖండించారు. ఇలాంటి అమానవీయ చర్యలను సమాజం ఎన్నటికీ అంగీకరించబోదన్నారు.

# మోదీ గిఫ్ట్‌గా ఇచ్చిన తామరాకు టీ వెనక స్టోరీ తెలుసా?



ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఐదు దేశాల పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. మన దేశ సంస్కృతి, జీవనవిధానం, వారసత్వ సంపదను ప్రతిబింబించేలా ఆయా దేశాల అధినేతలకు కానుకలు ఇచ్చారు. వాటిలో లోక్‌తక్ లోటస్ టీ ఒకటి. ఈశాన్య రాష్ట్రమైన మణిపుర్‌లో ప్రత్యేకంగా తయారు చేసే ఈ టీ పౌడర్‌ను స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టెర్సన్‌కు కానుకగా అందజేశారు. పేజి 2లో ▶

# 50 అత్యంత వేడి నగరాలు భారత్‌లోనివే



మిగతాది 2లో

- ప్రపంచంలో అత్యంత వేడి 50 నగరాలన్నీ భారత్‌లోనే నమోదు
- ఏక్యూఐ గణాంకాల్లో షాకింగ్ వివరాలు వెలుగులోకి
- జాబితాలో సగం నగరాలు ఉత్తర్‌ప్రదేశ్‌కే చెందినవి
- తెలంగాణ, ఆంధ్రా సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతల ఉద్ధృతి
- రానున్న వారం రోజుల పాటు తీవ్ర వడగాలుల హెచ్చరిక
- తెలుగు రాష్ట్రాల్లోనూ ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ సూచనలు

# గోదావరి పుష్కరాలకు వేయికోట్లు

వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో.. సంబంధిత పనులకు రూ.వెయ్యి కోట్ల కేటాయిస్తూ తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, పాలు అందించాలని నిర్ణయించింది. అస్సాం రైఫిల్స్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు కరీంనగర్ జిల్లాను ఎంపిక చేసింది. కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరుకు అంగీకారం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ శనివారం భేటీ అయ్యింది. రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై మంత్రిమండలి చర్చించింది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలల్లోనూ విద్యార్థులకు ఉదయం అల్పాహారం, పాలు అందించాలని మంత్రిమండలి నిర్ణయించింది. 2027 గోదావరి పుష్కరాల పనులకు రూ. 1,000 కోట్లు కేటాయిస్తూ తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తొలివిడతగా రూ. 300 కోట్లు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు నిరుద్యోగ యువతకూ మంత్రిమండలి గుడ్ న్యూస్ చెప్పింది. కరీంనగర్ జిల్లా గంగాధరలోని డిగ్రీ కళాశాలలో నియామకాలకు పచ్చజెండా ఊపింది. 20 రెగ్యులర్ టీచింగ్ పోస్టులు, 6 నాన్ టీచింగ్ పోస్టులు, అవుట్ సోర్సింగ్ పద్ధతిన మరో 3 పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపింది. మహబూబాబాద్ జిల్లా కె.సముద్రం అగ్నిమాపక కేంద్రానికి సంబంధించి 18 పోస్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

జూనియర్ కాలేజీల్లో మహద్యాహ్న భోజనం
గంగాధర కాలేజీలో పోస్టుల భర్తీకి ఆమోదం
కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరు
తెలంగాణ కేబినేట్కీలక నిర్ణయం



## వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలగకుండా చూడాలి:



మిగతాది 2లో

## సీఏలు పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదు:



హైదరాబాద్: చార్టర్డ్ అకౌంటెంట్లు కేవలం పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. వ్యాపారాలను వృద్ధి చేసే సలహాదారులుగానూ ఎదగాలని ఆకాంక్షించారు. కృత్రిమ మేధను తమ వృత్తిలో భాగం చేసుకోవాలన్నారు.

మిగతాది 2లో

## పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు: మంత్రి జూపల్లి



మిగతాది 2లో

## ఫ్యూచర్ సిటీపై హరీశ్‌రావు వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం: శ్రీధర్ బాబు



మిగతాది 2లో

# మున్సిపాలిటీల్లో “ఆపరేషన్ క్లీన్ స్వీప్” ప్రారంభం



- రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, డంప్‌యార్డ్ రహితంగా మార్చడమే లక్ష్యం
- ప్రజలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో 4 వారాల పాటు నిర్వహణ
- విజయవాడలో బెలూన్లు ఎగురవేసి ప్రారంభించిన మంత్రి నారాయణ
- పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లు ఊడ్చిన ప్రజాప్రతినిధులు
- భవిష్యత్తులో డంప్‌యార్డ్స్ లేకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

మిగతాది 2లో

# గురుకుల్ పూర్వవైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**
ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన పూర్వ విద్యార్థిని,విద్యార్థులు ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరలాను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకులు ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యేలకు ఈనెల 21 నుండి 23 నాడు 335 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

# అభివృద్ధికి నోచుకోని మాంతమ్మ ఆలయం,



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 23,2036:**



మంచిర్యాల-చెన్నూరు ప్రధాన రహదారి పై భీమారం మండలంలోని పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మంతమ్మ దేవాలయం అభివృద్ధికి నోచుకోవడం లేదు, మాంతమ్మ తల్లి నీ దర్శించుకోవడానికి భక్తులు ఆదివారం, బుధవారం, గురువారం, పెద్ద సంఖ్యలో విచ్చేసి కోళ్లను, మేకలను బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకుని వెళుతుంటారు, ఇక్కడ సౌకర్యాల లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, కాబట్టి వెంటనే మాంతమ్మ ఆలయాన్ని అభివృద్ధి పరిచి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని భక్తులు కోరుకుంటున్నారు

# రాయవరం జంక్షన్ వద్ద వాహనాల ముమ్మర తనిఖీ..

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు.. రూరల్ సీఐ నఫీజ్ భాషా

**జనసముద్రంన్యూస్, మాచర్ల రూరల్, మే 23;**



మాచర్ల మండల పరిధిలోని రాయవరం కూడలి (జంక్షన్) వద్ద శనివారం పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. మాచర్ల రూరల్ సీఐ నఫీజ్ భాషా, ఎస్సై సంధ్యారాణి తమ సిబ్బందితో కలిసి ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. రహదారిపై వెళ్తున్న పలు వాహనాలను ఆపి పత్రాలను పరిశీలించారు. నిబంధనలు పాటించని పలువురిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.
పత్రాల క్షుణ్ణంగా పరిశీలన
తనిఖీల్లో భాగంగా వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులు, ఆర్‌సీ పుస్తకాలు, బీమా (ఇన్సూరెన్స్), కాలుష్య నియంత్రణ పత్రాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ముగ్గురు కూర్చోవడం (ట్రిపుల్ రైడింగ్), కార్లలో సీటుబెల్టు ధరించకపోవడం వంటి ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. నిబంధనలు పాటిస్తేనే సురక్షితం అని చెప్పారు. ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై పోలీసులు అవగాహన కల్పించారు. సీఐ నఫీజ్ భాషా మాట్లాడుతూ..
“అతివేగమే ప్రమాదాలకు ప్రధాన కారణం. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. మద్యం సేవించి వాహనాలు నడపడం ఆత్మహత్యాశ్రశ్యమే అవుతుంది. ప్రజల ప్రాణాల రక్షణే ధ్యేయంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ఇలాంటి తనిఖీలను నిరంతరం కొనసాగిస్తాం అని అన్నారు.

# పంగిడిగూడెంలో ఘనంగా ‘గ్రామ దర్శిని 2.0’: ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 23 ద్వారకాతిరుమల ప్రతినిధి.**





గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు, ద్వారక తిరుమల మండలం పంగిడిగూడెం గ్రామంలో శనివారం రాత్రి ‘గ్రామ దర్శిని 2.0’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి పాలనలో గత రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చించారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక చొరవతో పంగిడిగూడెంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఈ కార్యక్రమంలో సమీక్షించారు. భవిష్యత్తులో గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల కల్పన, పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం పక్కా ప్రణాళికలు సిద్ధం చేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నాయకులు తెలిపారు. కార్యక్రమం చివరలో గ్రామస్థుల నుంచి వినతి పత్రాలను (అర్జీలను) స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మరియు మండల గ్రామ దర్శిని సమన్వయ కమిటీ సభ్యులు దేవరపల్లి వీరాస్వామి చౌదరి, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య, జడ్పీటీసీ శ్యామ్యులు, రాజమండ్రి పార్లమెంట్ కార్యదర్శి దాసరి ధనలక్ష్మి, గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, సమన్వయ కమిటీ సభ్యులు కంపసాటి రామకృష్ణ, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో ప్రకాష్, గ్రామ పార్టీ అధ్యక్షులు వడ్లపూడి వాసు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో “ఆపరేషన్ క్లీన్ స్వీప్” ప్రారంభం

మొదటిపేజీ తరువాయి



రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, డంప్‌యార్డ్ రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మున్సిపల్ వ్యవహారాల శాఖ నాలుగు వారాల ప్రత్యేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. విజయవాడ కూర్మయ్య బ్రిడ్జి వద్ద నిర్వహించిన “ఆపరేషన్ క్లీన్ స్వీప్” కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, కలెక్టర్ లక్ష్మీశతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో కలిసి మంత్రి రోడ్లు ఊడ్చారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**నాలుగు వారాల కార్యాచరణ ప్రణాళిక**
ఈ కార్యక్రమంలో మొదటి వారంలో రోడ్లు, పబ్లిక్ ప్రదేశాల శుభ్రత చేపడతారని మంత్రి నారాయణ తెలిపారు. రెండో వారంలో కాలువల క్లీనింగ్, మూడో వారంలో చెత్త వర్గీకరణపై అవగాహన, నాలుగో వారంలో పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రత నిర్వహిస్తారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గత ప్రభుత్వం వదిలేసిన లెగసీ వ్యర్థాలను రికార్డు స్థాయిలో తొలగించామని, మిగిలిన భూగర్భ చెత్తను వచ్చే జూన్ నాటికి క్లియర్ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో చెత్తను విద్యుత్‌గా మార్చే వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

**ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర సాధ్యం**
స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రతలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎనిమిది వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు, 107 వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ కోసం 2000 ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగంలోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. గత సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో రాష్ట్రానికి ఐదు అవార్డులు లభించాయని, ఈసారి మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**నగర పరిశుభ్రత అందరి బాధ్యత**
మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, నగర పరిశుభ్రత కేవలం పారిశుధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు, యువత పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. చెత్తను రోడ్లపై, కాలువల్లో వేయకుండా డస్ట్ బిన్లలో వేయాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీపై హరీశ్‌రావు వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం: శ్రీధర్ బాబు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలా? వద్దా? ఆయన చెప్పాలన్నారు. “ఇలా చేస్తే పెట్టుబడులు రావు. పక్క రాష్ట్రాలకు వెళ్తాయి. ఫ్యూచర్ సిటీలో కాలుష్యకారక పరిశ్రమలు ఉండవు. దాన్ని రద్దు చేస్తామనడం ఎంత వరకు సమంజసం?” అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని బీఆర్ఎస్ అడ్డుకుంటోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు యత్నిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటిరోజు నుంచే బీఆర్ఎస్ నేతలు విమర్శలే ప్రధాన అంశంగా ముందుకెళ్తున్నారని తెలిపారు. జంట నగరాలకు సంబంధించిన మెట్రోను విస్తరించాలనుకుంటే అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

# పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు: మంత్రి జూపల్లి

మొదటిపేజీ తరువాయి
గచ్చిబౌలి: తెలంగాణను పర్యాటకుల గమ్యస్థానంగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. పర్యాటక రంగమంటే కేవలం వినోదం మాత్రమే కాదని.. దేశ, రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే అద్భుత శక్తి అని పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నితం)లో ‘డెస్టినేషన్ తెలంగాణ - రోడ్ అహెడ్’ పేరిట నిర్వహించిన ప్రత్యేక సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. “రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రైవేటు భాగస్వామ్యం అత్యంత కీలకం. పారిశ్రామికవేత్తలు కొత్త ఆవిష్కరణలు, సృజనాత్మక ప్రతిపాదనలతో ప్రభుత్వం వద్దకు రావాలి. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఉంటుంది. ప్రభుత్వ పరిధిలోని నిరర్థక ఆస్తులను పర్యాటక ప్రాజెక్టుల నిర్వహణకు దీర్ఘకాలిక లీజుకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎంపిక చేసిన పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి త్వరలోనే ‘ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్’ ప్రకటనలు జారీ చేస్తాం. దీని ద్వారా ఎంపికయ్యే సంస్థలకు సంబంధించిన డిజైన్లు, ప్రాజెక్టుల వ్యయాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. పర్యాటక ప్రాంతాల్లో తాగునీరు, టాయిలెట్లు, వసతి గృహాల వంటి సమస్యలను అధిగమించేందుకు ప్రైవేటు వ్యక్తులు ముందుకు రావాలి” అని మంత్రి జూపల్లి పిలుపునిచ్చారు.

# సీఏలు పన్నుల లెక్కలకే పరిమితం కాకూడదు:

మొదటిపేజీ తరువాయి



గచ్చిబౌలిలో ‘ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా’ స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భవిష్యత్తులో వ్యాపార అవకాశాల్లో సీఏల పాత్ర అత్యంత కీలకమని.. ట్యాక్స్‌లు, జీఎస్టీ, వ్యాపారాల విస్తరణలో వారి అవసరం చాలా ఉందన్నారు. సీఏలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆయన సత్కరించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల త్యాగాలను, కష్టాన్ని ఎప్పటికీ మరువకూడదని.. వారిని ఎల్లప్పుడూ గౌరవించాలని సూచించారు.

# ప్రధాని మోదీతో అమెరికా విదేశాంగ మంత్రి రూబియో భేటీ

మొదటిపేజీ తరువాయి
శనివారం ఉదయం అమెరికా నుంచి నేరుగా కోల్‌కతా చేరుకున్న రూబియో.. మదర్ థెరీసా స్థాపించిన మిషనరీస్ ఆఫ్ ఛారిటీని సందర్శించారు. సతీమణి జీనెట్‌తో కలిసి అక్కడికి వెళ్లిన ఆయన థెరీసాకు నివాళులర్పించారు. అనంతరం ఆమె సేవా తత్వాన్ని కొనియాడుతూ ‘ఎక్స్’ వేదికగా పోస్ట్ చేశారు. భారత్ పర్యటనలో భాగంగా మే 26న దిల్లీలో జరగనున్న క్వాడ్ (ఋఖఱు) కూటమి విదేశాంగ మంత్రుల సమావేశంలో రూబియో పాల్గొననున్నారు. ఈ కూటమిలో భారత్ సహా ఆస్ట్రేలియా, జపాన్, అమెరికాలు భాగస్వాములుగా ఉన్న సంగతి తెలిసిందే.

# పదేళ్ల బాలిక హత్యోదంతం..

మొదటిపేజీ తరువాయి
ఈ కేసులో త్వరిత గతిన దర్యాప్తు పూర్తి చేసి, నిందితులకు కఠిన శిక్ష పడేలా చేస్తామని హామీ ఇచ్చారు. టీవీకే ఎమ్మెల్యే ఎన్ఎం కుమార్ ఆసుపత్రి వద్ద బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

**రాజకీయంగా దుమారం..**
చిన్నారి హత్య ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 రోజుల్లోనే రాష్ట్రంలో నేరాల గ్రాఫ్ పెరిగిందని డీఎంకే విమర్శలు గుప్పించింది. ఈ ఘటన రాష్ట్రంలోని శాంతిభద్రతలపై తీవ్ర సందేహాలను రేకెత్తిస్తోందని ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ అన్నారు. బాలిక హత్యకు బాధ్యులైనవారిని వీలైనంత త్వరగా న్యాయస్థానం ముందు నిలబెట్టి.. కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. మహిళలకు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి విజయ్ అధికారంలోకి వచ్చారని.. ఇప్పుడు వారికి భద్రత ఎక్కడుందని ప్రశ్నించారు.
ఈ ఘటనపై భాజపా నేత నారాయణన్ తిరుపతి మాట్లాడుతూ.. ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని గత ప్రభుత్వం రాష్ట్రంలో శాంతిభద్రతలను పూర్తిగా నాశనం చేసిందని దుయ్యబట్టారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కోయంబత్తూర్‌లోని కణ్ణపాళైయానికి చెందిన 10 ఏళ్ల బాలిక గురువారం సాయంత్రం దుకాణానికి వెళ్లి అదృశ్యమైంది. తల్లిదండ్రులు పలుచోట్ల వెతికినా ఆచూకీ లభ్యంకాలేదు. శుక్రవారం ఓ చెరువులో బాలిక మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఓ వ్యక్తి బాలికను బైక్‌పై ఎక్కించుకొని వెళ్లినట్లు విచారణలో తేలడంతో అతడితో పాటు మరో అనుమానితుడిని అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.

# మోదీ గిఫ్ట్‌గా ఇచ్చిన తామరాకు టీ వెనక స్టోరీ తెలుసా?

మొదటిపేజీ తరువాయి
సాధారణంగా ప్రపంచస్థాయి నేతలు ఖరీదైన కానుకలను ఇచ్చిపుచ్చుకుంటారు. అయితే మోదీ మాత్రం మణిపుర్‌లోని కొండలు, చిత్తడి నేలల నుంచి సేకరించిన టీపొడిని ఇవ్వడం విశేషం. లోక్‌తక్ లేక్.. ఈశాన్య భారతంలోని ఓ మంచి నీటి సరస్సు. ఆ ప్రాంతం ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరు. ఆ నీటిలో సహజంగా దొరికే తామర ఆకుల నుంచి ఈ టీపొడిని తయారు చేస్తారు. మణిపుర్‌లోని థంగా గ్రామంలోని కొందరు మహిళల ఆలోచన నుంచే ఈ టీ పుట్టింది. ఈ సరస్సు దెబ్బతినకుండా ఎంతో జాగ్రత్తగా ఈ ఆకులను సేకరిస్తారు. ఆ స్వచ్ఛమైన నీరు, సారవంతమైన నేలలు, జీవవైవిధ్యం వల్ల ఆ టీకి ప్రత్యేకమైన రుచి, సువాసన చేకూరి ప్రత్యేకంగా నిలిపాయి. ఇలాంటి గిఫ్ట్‌ను మోదీ ఎంచుకోవడం వెనక ప్రత్యేక కారణమే ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తయారవుతున్న ఇలాంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం కల్పించడమే అసలు ఉద్దేశం.
టీ.. స్పెషాలిటీ ఏంటో తెలుసా..?
ఇక, ఈ టీతో పాటు స్వీడన్ ప్రధానికి చేతితో తయారు చేసిన శాంతినికేతన్ లెదర్ బ్యాగ్, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ రచనలను బహూకరించారు. ఇవిగాక.. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి మణిపుర్ (మీఖఅఱజూబతీ)లో తయారయ్యే షిరుయ్ లిలీ పట్టు దుపట్టాను అందించారు. ఇటలీ అధ్యక్షుడు సెర్గియె మాటరెల్లీకి పండిట్ భీమ్‌సేన్ జోషి, కర్ణాటక సంగీత విద్వాంసురాలు ఎంఎస్ సుబ్బులక్ష్మి ఆలపించిన పాటల సీడీలను మార్బుల్‌తో తయారు చేయించిన ప్రత్యేక డబ్బాలో ఉంచి కానుకగా ఇచ్చిన సంగతి తెలిసిందే. మోదీ ఇచ్చిన కానుకల్లో మణిపుర్‌లో పండించే బ్లాక్‌రైస్‌కూడా ఉంది.

# 50 అత్యంత వేడి నగరాలు భారత్‌లోనివే

మొదటిపేజీ తరువాయి
దిల్లీ: దేశంలో భానుడి ఉగ్రరూపానికి ప్రజలు అల్లాడుతున్నారు. శుక్రవారం ఉదయం దాదాపు 11 గంటల సమయానికి నమోదైన ఉష్ణోగ్రతలను బట్టి చూస్తే.. ప్రపంచంలోనే 50 అత్యంత వేడి నగరాలన్నీ భారత్‌లోనే ఉన్నాయి. ఈ గణాంకాలను ఎయిర్‌క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) వెల్లడించింది. జాబితాలోని సగం నగరాలు ఉత్తర్‌ప్రదేశ్‌లోనివే కావడం గమనార్హం. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, బిహార్, తెలంగాణ, హరియాణా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలూ ఇందులో ఉన్నాయి.
రానున్న వారం రోజులూ తీవ్రమైన వడగాలులు: రానున్న వారం పాటు తెలుగు రాష్ట్రాలు సహా వాయవ్య, మధ్య, తూర్పు భారత్‌లోని కొన్ని మైదాన ప్రాంతాల్లో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) శుక్రవారం తెలిపింది. ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, హరియాణా, చండీగఢ్, దిల్లీ, రాజస్థాన్‌లలోని పలు ప్రాంతాల్లో వడగాలులు వీస్తాయని అంచనా వేసింది. విదర్భ, ఆంధ్రాలోని తీరప్రాంతం, యానాం, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, తెలంగాణ, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలోనూ వడగాలులు వీచే అవకాశముందని తెలిపింది.

# వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలగకుండా చూడాలి:

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలగకుండా చూడాలని.. ఈ మేరకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధప్రకాశ్ సూచించారు. కంపెనీ పంపులతో పాటు కొన్ని ప్రైవేటు పంపులను కూడా ఏర్పాటు చేసి.. నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఆదేశించారు. వర్షాకాలంలోనూ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయాలన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశం మేరకు ఆయన శనివారం జీఎంలతో సమీక్ష నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ప్రతి ఏరియా సాధించిన బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపుపైనా సమీక్షించారు. “హాల్ రోడ్లను పటిష్ఠపరచుకోవాలి. స్థానికంగా వాతావరణ విభాగం జారీ చేసే సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. భారీ యంత్రాలతో పూర్తి పని గంటలను సద్వినియోగం చేసుకోవాలి. మానవ వనరులను కూడా పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి.

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డికి లేదు

**●కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్ పట్టణంలో శుక్రవారం రోజున జరిగిన ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అవగాహన లేకపోవడం వల్ల ఇలా జరుగుతుందని చెప్పడం చాలా సిగ్గుచేటు అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని ఉద్దేశించి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ నీకు ఉన్న తెలివితేటలు భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి కి లేవు.ఎందుకంటే నీ బంధువుల పేరు మీద,నీ పీఏ ల పేరు మీద కాంట్రాక్టు చేసిన చరిత్ర నీది.ముగ్ధంపల్లి వాగు నుండి ఇసుక తీసుకువచ్చి బీబీనగర్ ప్రజలను మోసం చేసి,సిసి రోడ్లు వేయించిన చరిత్ర నీది,గతంలో అవినీతిపరుడవు అని చాలాసార్లు చెప్పడం జరిగింది.బహిరంగ చర్చకు రా నువ్వు చేసిన అవినీతిని చెప్తామంటే బహిరంగ చర్చకు రాని నీది.నీ బంధువుల భూమిలో నుండి కాల్వపోకుండా బునాది గాని కాలువ ఆలైన్ మెంట్ మార్పించిన చరిత్ర నీది.దానివలన ఈరోజు బ్రాహ్మణ పల్లి గ్రామ రైతులు



చాలా ఇబ్బందులు పడాల్సి వస్తున్న మాట వాస్తవం కదా.ఇలాంటి ఎన్నో కార్యక్రమాలని నిర్వహించిన చరిత్ర నీది.నీలాగా మా ఎమ్మెల్యే ఇలాంటి కార్యక్రమాలు చేయలేదు.మీకు రాజకీయ పిచ్చి తప్ప,భువనగిరి నియోజకవర్గ ప్రజల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదు.ఎందుకంటే స్థానికేతరుడువి కాబట్టి.నీకు ఈ ప్రాంతం మీద అభిమానం లేదు.ప్రేమ లేదు.ఈ నియోజకవర్గ బిడ్డ అయినా అనిల్ కుమార్ రెడ్డికి ఈ ప్రాంతం పట్ల ప్రేమ అభిమానం ఉన్నాయి.కనుక అనునిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుకుంటున్న వ్యక్తి అనీల్ కుమార్ రెడ్డి.నీవు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏ ఒక్క రోజైనా రైస్ మిల్లర్ల దగ్గరికి వెళ్లి అక్కడున్న పరిస్థితులను పరిశీలించినవ.కానీ అనిల్ కుమార్ రెడ్డి రైస్ మిల్లర్ల దగ్గరికి వెళ్లి రైస్ మిల్లులో ఉన్న ప్రస్తుత పరిస్థితులను ఆరా తీయడం జరుగుతుంది.ఇది కదా ఎమ్మెల్యే అంటే.ఇంకోసారి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి పైన ఇలాంటి ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని సందర్భంగా తెలియజేస్తున్నాము.మీరు రాజకీయ మైలేజ్ కోసం తప్ప ప్రజల కోసం చేస్తున్నది ఏమీ లేదని అర్థమైంది.ఈ సందర్భంగా మాట్లాడాల్సిన సమయం సందర్భం కాకపోయినప్పటికీ మాట్లాడుతున్నాం.మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో ఒక నిరుద్యోగ యువత కోసం అయినా ఆలోచించారా.కానీ అనిల్ కుమార్ రెడ్డి ఆలోచిస్తున్నారు.మెగా జాబ్ మేళా లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.మీ ప్రభుత్వంలో పేదవారికి ఒక ఇల్లు నిర్మించి ఇచ్చినారా.కానీ బీబీనగర్ మండలానికి ఈరోజు అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో 750 ఇల్లు రావడం జరిగింది.ఇది అనిల్ కుమార్ రెడ్డి పనితనానికి నిదర్శనం.ఇకనైనా విమర్శలు మానుకొని ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆలోచించి రైతులకు ఏం చేస్తే న్యాయం జరుగుతుందో సూచనలు సలహాలు ఇచ్చి,నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకపోవడంలో మీరు కూడా భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాం అని అన్నారు.

# TUWJ (IJU ) లో TSJA సంఘం విలీనం జనసముద్రం న్యూస్ మే 23

## సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సీ రిపోర్టర్ అలవాల రవి

**● ఐ జే యు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, టీయూడబ్ల్యూజే ఐజేయు సూర్యా పేట జిల్లా అధ్యక్ష కార్యదర్శి కోల నాగేశ్వరరావు, డాక్టర్ కృష్ణ బంటు ఆధ్వర్యంలో టి యు డబ్ల్యూ జే ఐజేయు లో చేరిక**

**●టి ఎస్ జె వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరిని- శాలువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన చలసాని**

**●సూర్యా పేట**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు)లో శనివారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ విలీనం చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస్ రావుల, కోల నాగేశ్వరరావు,బిడాక్టర్ కృష్ణ బంటు ఆధ్వర్యంలో వారి సంఘాన్ని ఐజేయూలో విలీనం చేసి సభ్యత్వం తీసుకున్నారు. ౧౦ఞ వ్యవస్థాపక అధ్యక్షులు



కందుకూరి యాదగిరి తో పాటు మరికొందరు యూనియన్ కమిటీ సభ్యులు ఆ సంఘాన్ని టి యు డబ్ల్యూ జే ఐజేయు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోల నాగేశ్వరరావు, డాక్టర్ కృష్ణ బంటు, సమక్షంలో సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం టియుడబ్ల్యుజే ఐజేయు పాటుపడుతుందని, ప్రభుత్వం భవిష్యత్తులో తీసుకోబోయే జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అన్ని రకాల పథకాలను వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ వర్తించేలా చూస్తామన్నారు. తమ యూనియన్ లో (టీఎస్ జేఏ) సంఘాన్ని విలీనం చేసి సభ్యత్వం తీసుకోవడం స్వాగతిస్తున్నామని, వారందరికీ కూడా తగు ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. తమ యూనియన్లో గుర్తింపు లభిస్తుంది అని తెలిపారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఏర్పాటు చేసి జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన ఉత్సాహవంతమైన జర్నలిస్టులు సభ్యత్వం తీసుకోవడం మంచి పరిణామం అని తెలిపారు. కష్టపడే జర్నలిస్టులకు మంచి అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టుల అందరి సంక్షేమం కోరుకొని ఈరోజు ప్రభుత్వ అనుబంధ యూనియన్ గా కొనసాగుతున్న్ బ ష ం (ఱ ం బ)లో సభ్యత్వాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

**సీనియర్ జర్నలిస్టు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ**

తమ అసోసియేషన్ లో ఉన్న మిత్రులు అందరూ ముందుకు రావడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా టీఎస్ జె ఏ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ కందుకూరి యాదగిరి తో పాటు జర్నలిస్టులు దుస్స చంద్రశేఖర్, గుంటి శ్రీనివాస్, మహమ్మద్ గౌస్, కొరివి సతీష్ యాదవ్, సందీప్, యాతాకుల మధుసూదన్, అబ్దుల్ అజీజ్ తదితరులు సభ్యత్వం తీసుకున్నారు. జిల్లాలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమాలను వేగవంత చేస్తున్నట్లు తెలిపారు.మరో రెండు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా సభ్యత్వాలు పూర్తి చేయాలని చలసాని ఆదేశించారు. టీయూడబ్ల్యూజే ఐజే యు ఆధ్వర్యంలో గ్రామీణ విలేకరులకు అండగా ఉంటామని అన్నారు అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు అందిస్తామన్నారు. టి యు డబ్ల్యూ ఐజేయు పై నిరాధార ఆరోపణ చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి మండలంలో పనిచేసే జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయించిన ఘనత టీయూడబ్ల్యూజే ఐజేయు కే దక్కింది అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా యూనియన్ ఆధ్వర్యంలో మంత్రులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు జర్నలిస్టుల సమస్యలను విన్నవించామని తెలిపారు.. త్వరలోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తాయని ఆశాభావ వ్యక్తం చేశారు.

# తెలంగాణ రక్షణ సేన మధిర నియోజకవర్గ ఇన్చార్జిగా పగిడిపల్లి వినోద్

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర మే 23,**

ఇటీవల కాలంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా పార్టీ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది.అందులో భాగంగా మధిర నియోజకవర్గ ఇన్చార్జి గా నన్ను ( పగిడిపల్లి వినోద్) నియమించినందుకు గౌరవంగా ఈ రోజు బంజారాహిల్స్ లోని ప్రధాన కార్యాలయం లో కవిత అక్క ను కలిసి హృదయ పూర్వక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అందులో భాగంగా మే 20 నుంచి జూన్ 20 వరకు నిర్వహిస్తున్న జెండా పండుగలు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క గారు ఇటీవల నూతన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలను మరియు పరిశీలకులను నియమించడం జరిగింది ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నుంచి మధిర నియోజకవర్గం తరపున ఇన్చార్జిగా నియమితులైన పగిడిపల్లి వినోద్ మరియు నియోజకవర్గ పరిశీలకులుగా నల్లమోతు అనిత చౌదరి గారిని



నియమించినందుకు పార్టీ అధినేతకు మధిర నియోజకవర్గశీ తరపున మరొకసారి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఇందుకు సహకరించిన జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ గారికి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి వనం నాగేంద్ర కుమార్ అన్నకు మరియు మన జిల్లా నుంచి రాష్ట్ర పార్టీ కార్యదర్శులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న గుంటి సుందరన్న కు మరియు భానోత్ కిషన్ నాయక్ అన్నకు కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి అక్క కు కూడా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఇంతటి గొప్ప అవకాశాన్ని నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యతలు ఇచ్చిన శుభ సందర్భంగా మధిర నియోజకవర్గంలో పెద్ద ఎత్తున జెండా పండుగలు నిర్వహించి నియోజకవర్గశీ నుంచి పెద్ద ఎత్తున జండా గద్దెలు ఏర్పాటుచేసి టిఆర్ఎస్ పార్టీ పాంచ జన్యం పథకాలను ప్రతి గ్రామానికి ప్రతి కుటుంబానికి చేరువయ్యేలా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను విధేయతతో పార్టీకి కట్టుబడి నిర్వహిస్తానని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ౧ాా మధిర పట్టణ నాయకులు కొల్లా రఘురాం, కొల్లా మల్లికార్జున్ రావు, కొల్లా రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పగిడిపల్లి వినోద్

తెలంగాణ రక్షణ సేన మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ ..

# మైనంపల్లి ఆదేశాలతో కాంగ్రెస్ శ్రేణుల ఐక్యత

**●కాంగ్రెస్ విజయానికి కార్యకర్తలే వెన్నెముక: పిట్టల నాగరాజు**

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మే 23**

మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన వినాయక్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు వినాయక్ నగర్ 185 డివిజన్ ప్రెసిడెంట్ పిట్టల నాగరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా డివిజన్‌లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, కీర్తి గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్, జనరల్ సెక్రటరీ మోటీకే చంద్రశేఖర్, నర్సింహా గౌడ్, ఆగం, హన్మంత్, పోచన్న,




వెంకటేష్ గౌడ్, మబ్బుబాయి, చంద్రకాంత్, సత్తన్న, మధు, రాజు, సత్యనారాయణ, యూత్ ప్రెసిడెంట్ వంశీ, కాజాబాయి, విజయ్, సందీప్, బాలరాజు, స్వామి, ప్రకాష్, నరేందర్, తుపాకుల కృష్ణ, అమిర్ ఖాన్, నరేష్, వైఎస్ యాదవ్, అమర్నాథ్, రమేష్, ఆంజనేయులు, శ్రీరామరాజు, చైనా రాణి, జయంతి తదితరులు పాల్గొన్నారు.

అలాగే మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు మరియు పార్టీ నాయకులు ఐక్యంగా సమావేశానికి హాజరుకావడం పార్టీ బలోపేతానికి నిదర్శనమని తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మల్కాజిగిరి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ లక్ష్మీకాంత్, బి-బ్లాక్ అధ్యక్షులు శ్రీ వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనన్నలకు పిట్టల నాగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# స్థలాలు రిజిస్ట్రేషన్ అయిన కట్టుకోవడానికి పర్మిషన్ లేవు బండి రమేష్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 24**

కూకట్పల్లి నియోజకవర్గానికి సంబంధించి సమస్యల పరిష్కారం కోసం టి పి సి సి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని సచివాలయంలో శనివారం కలిశారు. ముందుగా మంత్రికి పూల మొక్క ఇచ్చి శాలువాతో సన్మానించారు. నియోజకవర్గశీ వసంత నగర్ పరిధి (సర్వే నెంబర్లు 145, 163) ఐడిపిఎల్ వర్కర్స్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీలోని ఇళ్లు గత కొంతకాలంగా రిజిస్ట్రేషన్ చేయడం లేదని దీంతోపాటు గత సంవత్సర కాలంగా రిజిస్ట్రేషన్ అయిన ఇళ్ల నిర్మాణానికి అనుమతులు సైతం అధికారులు ఇవ్వడం లేదని పేర్కొన్నారు .ఈ కారణంగా స్థానికులు గత 40 ఏళ్లుగా ఇక్కడ నివాసం ఉంటున్న ప్రస్తుతం పర్మిషన్లు



ఇవ్వకపోవడంతో స్థానికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు .దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి తాను స్వయంగా అధికారులతో మాట్లాడి సమస్య ఎక్కడ ఉందో తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు రమేష్ పేర్కొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్‌లో 92.24 శాతం రాష్ట్రంలో మహబూబాబాద్ మొదటి స్థానం

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,**

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 23**

మహబూబాబాద్ జిల్లా,కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించార,

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)కు ముందస్తు సన్నాహాల్లో భాగంగా మ్యాపింగ్ లో రాష్ట్రంలో అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలో 92.24 శాతం మ్యాపింగ్ చేసి. రాష్ట్రంలోనే ముందు వరుసలో మహబూబాబాద్ జిల్లా ఉందన్నారు,2002, 2025.. రెండు ఓటరు జాబితాల్లోనూ పేర్లు ఉంటే ఓటర్లు ఆధారాల కోసం ఎలాంటి ధ్రువపత్రాలు చూపాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం జరుగుతున్న మ్యాపింగ్‌లో ధ్రువపత్రాలు సమర్పించాలన్నారు,

క్షేత్రస్థాయిలో బిఎల్వోలు, భారత్ ఎన్నికల చట్టం ప్రకారం ఓటర్ జాబితా తయారు చేయడం జరుగుతుందని, సవరణలకు పూర్తిగా అధికారం కలిగి ఉందని, ఓటర్ జాబితా యొక్క సమగ్రతను కాపాడడానికి కమిషన్ ప్రతి ఎన్నికలకు ముందు లేదా అవసరాన్ని బట్టి ఓటరు జాబితా సవరణలకు ఆదేశించడం జరుగుతుందని అన్నారు, ప్రస్తుతం ప్రజలు తరచుగా వలసలు వెళ్లడం



వల్ల ఉన్న ఓటరు జాబితాలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని, తద్వారా ఓటరు ఒకటి కంటే ఎక్కువ ప్రదేశాలలో నమోదు అయి ఉన్నారని, మరణించిన ఓటర్లు పేర్లు తొలగించడం, తదితర సమస్యలను ఉత్పన్నమయ్యాయి అని, అందువలన అర్హుడైన పౌరుడు కూడా ఓటరు జాబితా నుండి తప్పి పోకుండా అలాగే ఏ అనర్హుడు కూడా ఇందులో చేర్చబడుతుందని ముఖ్య లక్ష్యంతో ఎన్నికల సంఘం ఈ ప్రత్యేక సమగ్ర సవరణ ను ప్రకటించింది అన్నారు,

ఎస్ ఐ ఆర్ సవరణ కోసం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు,

ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు మార్నేని వెంకన్న, సురేష్ నాయుడు, శ్యామ్ లోయ శర్మ, చక్రపాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపరిడెంట్ కిరణ్, రంజిత్ తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ మంగళారం యాదయ్య ఆధ్వర్యంలో నక్కలపల్లిలో ఉచిత ఆరోగ్య శిబిరం

**మొయినాబాద్ జనసముద్రం న్యూస్ మే 23 చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి**

నక్కలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య ఆధ్వర్యంలో, హైదరాబాద్‌లోని ప్రముఖ్ఖంప్త్రశీఞ ఎశీంజూఞశ్రీం సౌజన్యంతో ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ ఆరోగ్య శిబిరంలో గ్రామ ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు.

అలాగే ప్రస్తుత వేసవి తీవ్రత, వడదెబ్బల నుండి ఎలా జాగ్రత్త పడాలి, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి అనే విషయాలపై వైద్యులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలని సూచించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య మాట్లాడుతూ, గ్రామస్థుల ఆరోగ్య రక్షణ కోసం నగరం




నుండి వచ్చి సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన యశోద హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలకు ఇలాంటి సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# మధిర మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 10 వ తరగతి మెరిట్ విద్యార్థులకు సన్మానం

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర మే 23,**

2026, మార్చిలో జరిగిన 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 550 కంటే అధిక మార్పులు సంపాదించిన మధిర మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులను కులమతాలకతీతంగా మధిర మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం గం. 6.00 లకు మధిర శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఘన సన్మానం చేస్తున్నట్లుగా అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి తెలియజేశారు.

మండల వ్యాప్తంగా 72 మంది 550 పైగా మార్కులు సాధించినట్లుగా అధ్యక్షులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు గారు విచ్చేయుచున్నారు.

విద్యార్థినీ విద్యార్థులు సకాలమునకు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.



# అరేపల్లెలో భారీ అగ్నిప్రమాదం.. రెండెకరాల ప్లాంటేషన్ దగ్ధం

- వరి కొయ్యల మంటలతో రైతులకు భారీ నష్టం
- 20 ఏళ్ల ప్లాంటేషన్ దగ్ధం.. రైతు విద్యాసాగర్ ఆవేదన
- గాలివేగంతో విస్తరించిన మంటలు.. ట్రాక్టర్ కూడా దగ్ధం
- అగ్నిమాపక శాఖ ఆలస్యంపై గ్రామస్థుల ఆగ్రహం
- 1200 వందల టేకు మొక్కలు కోటి రూపాయల నష్టం జరిగిందంటున్న బాధిత రైతు
- అరేపల్లె నుంచి శంభునిపల్లి వరకు వ్యాపించిన పొగ

ఎల్కతుర్తి, మే 21 (జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం అరేపల్లె గ్రామంలో బుధవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుని రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. వరి కోతల అనంతరం మిగిలిన కొయ్యలకు ఓ రైతు నిప్పు పెట్టడంతో మంటలు అదుపుతప్పి చుట్టుపక్కల పొలాలకు వేగంగా వ్యాపించాయి. గాలివేగం కారణంగా మంటలు మరింత తీవ్రరూపం దాల్చాయి.అరేపల్లె శివారులో కెనాల్, డాంబర్ రోడ్డుకు ఆనుకొని ఉన్న రైతు మాటూరి విద్యాసాగర్‌కు చెందిన రెండెకరాల ప్లాంటేషన్ పూర్తిగా దగ్ధమైంది. సుమారు 20 సంవత్సరాలుగా సాగుచేస్తున్న ఈ ప్లాంటేషన్‌లోని చెట్లు పూర్తిగా కాలిపోవడంతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది.బాధిత రైతు మాటూరి విద్యాసాగర్ తమ్ముడు అశోక్ మాట్లాడుతూ, "20 ఏళ్ల క్రితం నాటిన చెట్లు ఇవి. కటింగ్‌కు అనుమతుల కోసం ఫారెస్ట్ కార్యాలయానికి వెళ్లేలోపే ఇలా అగ్నికి ఆహుతయ్యాయి" అని కన్నీటి పర్యంతమయ్యారు.మంటలు సమీపంలో గడ్డివాము లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌కు కూడా అంటుకొని అది పూర్తిగా దగ్ధమైంది.అగ్నిప్రమాదం తీవ్రతతో ఎగిసిపడిన



పొగ కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి గ్రామం వరకు వ్యాపించినట్లు స్థానికులు తెలిపారు.మంటలను అదుపు చేసేందుకు గ్రామస్థులు, రైతులు స్వయంగా ముందుకొచ్చి తీవ్రంగా శ్రమించారు. అయితే అగ్నిమాపక శాఖ సిబ్బంది సమయానికి స్పందించలేదని గ్రామస్థులు ఆరోపించారు.

ఈ ఘటనలో దాదాపు కోటి రూపాయల మేర నష్టం జరిగిందని రైతు విద్యాసాగర్ కుటుంబ సభ్యులు తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతును ఆదుకొని ఆర్థిక సహాయం అందించాలని స్థానిక రైతులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# లిజాతీయ లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి: జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ మే 23




మహబూబాబాద్ జిల్లా
కోర్టుల్లో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్యపూర్వక పరిష్కారాల ద్వారా తగ్గించుకోవడానికి జూన్ 20 న నిర్వహించబోయే రెండవ జాతీయ లోక్ అదాలత్ ఒక అద్భుతమైన అవకాశమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ రఫీ పేర్కొన్నారు.

శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల కక్షిదారులకు సమయం వృథా కాకుండా ఉండటమే కాకుండా, కోర్టు ఖర్చులు కూడా ఆదా అవుతాయని తెలిపారు. రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు, చెక్కు బౌన్స్ కేసులు, బ్యాంక్ రికవరీ కేసులు, మోటారు వాహన ప్రమాద బీమా కేసులు, కుటుంబ వివాదాలను ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చున్నారు పెండింగ్‌లో ఉన్న కేసు లోక్ అదాలత్‌లో పరిష్కారం అయితే, గతంలో చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి పొందే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.ఇక్కడ వెలువడే తీర్పుకు సివిల్ కోర్టు డిక్రీ తో సమానమైన గుర్తింపు ఉంటుందని, దీనిపై మళ్ళీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని, తద్వారా వివాదానికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.

కోర్టుల్లో కేసుల భారాన్ని తగ్గించి, సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ లోక్ అదాలత్ ను వినియోగించుటకు కక్షిదారులు తమ సంబంధిత న్యాయవాదులను లేదా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించి తమ కేసులను లోక్ అదాలత్‌లో చేర్చుకోవాలని సూచించారు.

# ధాన్యం నిల్వ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 23, 2026:





కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు, నిల్వ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదామును బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం దెబ్బతినకుండా కేటాయించిన ప్రకారం గోదాములు, రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో గోదాములకు వచ్చే ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకొని నిబంధనల ప్రకారం నిల్వ చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి మండల కేంద్రంలో గల సింగరేణి క్లబ్, బూదకలాన్ గ్రామంలో గల సింగరేణి క్లబ్ లను సందర్శించి ధాన్యం నిల్వకు గల అవకాశాలను పరిశీలించారు. సింగరేణి క్లబ్ లలో ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన అనుమతులు పొందాలని అధికారులకు సూచించారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ ను కాసిపేట మండల తహసిల్దార్ సునీల్ దేశ్ పాండే తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల సమత రైస్ మిల్లును భీమారం మండల తహసిల్దార్ సదానందం తో కలిసి పరిశీలించి ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యం దిగుమతి వేగంగా చేసుకోవాలని, అవసరమైన మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని తెలిపారు. రైస్ మిల్లులకు నిర్దేశించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినీ ఆటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా భువనగిరి పట్టణ 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి పేదలకు,రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సంఘటన్ సృజన్ అభియాన్ పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొనడం జరిగింది.

# జేఎన్టీయూ క్యాంపస్ లో పోలీస్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన సింధు హాస్పిటల్ సంస్థ

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 24



కూకట్పల్లి కేపీహెచ్‌బీ జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌లో నేడు సింధు హాస్పిటల్, మాధాపూర్ ఆధ్వర్యంలో వార్షిక వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్ మరియు కూకట్‌పల్లి జోన్ డీసీపీ శ్రీమతి రితిరాజ్, ఐపీఎస్ ఏర్పాటు చేశారు.

ఈ వైద్య శిబిరంలో కేపీహెచ్‌బీ లా అండ్ ఆర్డర్ పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది సహా దాదాపు 90 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ వార్షిక మెడికల్ క్యాంప్‌లో బీపీ పరీక్షలు, షుగర్ పరీక్షలు, ఈసీజీ, రక్త పరీక్షలు, బాడీ మాస్ ఇండెక్స్ బి ఎం ఐ నేత్ర పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు తదితర వైద్య పరీక్షలను నిర్వహించారు.

పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు.

# కలుషిత నీరే తాగునీరు రోగాల బారిన పడుతున్న ప్రజలు.

- మిషన్ భగీరథ నీలు అందించి తాగు నీరు సమస్య పరిష్కరించలి.....
- మద్దాల ప్రభాకరరావు
- సీపీఎం పార్టీ మండల కార్యదర్శి.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర మే 23,




తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకున్న వారే లేకుండా పోయాడని, వెంటనే సమస్య పరిష్కరించాలని ఎర్రుపాలెం మండలం మామునూరు గ్రామపంచాయతీ కార్యాలయశీ వద్ద గ్రామస్తులు సీపీయం పార్టీ అద్యర్యం లో ఆందోళన నిరసన కార్యక్రమశీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీయం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ తాగు నీరు సరఫరా కావడం లేదని, ఒకవేళ సరఫరా చేసినా కలుషిత నీరే వస్తున్నయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మిషన్ భగీరథ నీరు వచ్చేవని గత ఎనిమిది నెలలుగా మిషన్ భగీరథ నీరు పూర్తిగా ఇవ్వకుండా తాగునీటి సమస్యకి కారకులయ్యారని మర్శించారు. పశువులు సేద తీర్చుకునే మామునూరు పేట చెరువు నీటిని శుద్ధి చేయకుండా డైరెక్ట్ గా గ్రామ ట్యాంకు ఎక్కించి ఆ నీరుని ప్రజలకు అందిస్తున్నారని ఈ నీటిలో జలగాలు,పాచి, బురద మురుగుతో నీరు రంగు మారి దుర్వాసన వస్తున్న ఈ కలుషిత నీరు తాగడం,అవసరాలకు ఉపయోగించటం వల్ల జీవకోస సమస్యలతో పాటు చర్మ వ్యాధులు వస్తున్నాయని వేలాది రూపాయలతో వైద్యం చేయించుకున్న మల్ల మల్ల అనారోగ్య సమస్య పునరావృతం అవుతుందని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం,ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వీడి స్వచ్ఛమైన సురక్షితమైన తాగునీరు అందించాలని లేనిపక్షంలో ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. తాగు నీరు సమస్య వెంటనే పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ షేక్ పెద్ద బాబు సాహెబ్ , ఉప సర్పంచ్ మారబత్తుల ఆదిలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి నరేంద్ర రెడ్డి కి గ్రామస్థుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు షేక్ లాల్ సాహెబ్, గ్రామ శాఖ కార్యదర్శి కన్నెబోయిన శ్రీనివాసరావు, షేక్ కరీం, బేతు శ్రీను,వేల్పుల స్వామి, గ్రామస్తులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులతో కార్యకర్తలతో సమీక్ష సమావేశం మాధవరం కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 24



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో కూకట్పల్లి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి రెండున్నర సంవత్సరాలు అయిందని కానీ నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి పనులు కూడా ముందుకు వెళ్లడం లేదని.. గతంలో నిధులు మంజూరై జరుగుతున్న పనులు కూడా ముందుకు వెళ్లనివ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తాత్సారం చేస్తోందని అన్నారు.. గతంలో వేసవి వచ్చిందంటే ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందస్తు చర్యలు తీసుకుని ఎక్కడా నీటి ఇబ్బందులు లేకుండా చేసేవారని.. ఎక్కడా సమీక్షలు కూడా చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు.. ప్రజలు మౌలిక సదుపాయాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ..చిన్న, మధ్య తరహా పరిశ్రమల వారు కూడా వ్యాపారాలు లేక అల్లాడిపోతున్నారని.. ఇక రియల్ ఎస్టేట్ రంగం అయితే పాతాళానికి పడిపోయిందని. అన్నిటితో ముడిపడి ప్రజల జీవన విధానం ఉంటుందని.. దీనివల్ల ప్రజల ఆర్థిక స్థితిగతులు దిగజారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అబద్దపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. ఆనాడు కెసిఆర్ ప్రారంభించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకానికి తులం బంగారం ఇస్తామన్నారని .కానీ నేటికీ అది నెరవేరలేదని తెలిపారు. రైతులకు రైతుబంధు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. కూకట్పల్లి డివిజన్లో గతంలో వందల కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని. ఖాజా కుంట ఎస్టిపి ప్లాంట్ నిర్మాణం అనేక పార్కులు, రోడ్లు, మంచినీరు, నూతన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. కార్యకర్తలు నాయకులు అందరూ కూడా కెసిఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకువెళ్లి వివరించాలని. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత అభివృద్ధి ఏవిధంగా కుంటి పడిందో తెలపాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విసుగెత్తి కేసిఆర్ రావాలని కోరుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో.. కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ,డివిజన్ అధ్యక్షుడు సంతోష్, సెక్రటరీ ప్రభాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొట్టు విష్ణు,
నాయకులు నామినేని తులసి రావు, అభిలాష్ రావు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో కంచి స్వామి వారిచే వేద పాఠశాలకు భూమి పూజ. పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

జనసముద్రం న్యూస్ మే 23 బ్యూరో చీఫ్.





తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకమైన యాదగిరిగుట్ట దేవస్థానం పరిధిలో 15 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్న అతిపెద్ద వేద పాఠశాల భూమి పూజ మహోత్సవం వేదోకంగా అత్యంత వైభవంగా జరిగింది.

కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి శుభాశీస్సులతో జరిగిన ఈ మహత్కార్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పాల్గొని భూమి పూజ చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీమతి కొం డా.సురేఖ, శ్రీ అడ్లూరి లక్ష్మణ్, ఎంపీలు వెం. నరేందర్ రెడ్డి, శ్యామల. కిరణ్ కుమార్ రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, దేవాలయ ఉన్నతాధికారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన పోతేపల్లి సర్పంచ్

వెల్దండ,మే,24(జనసముద్రం న్యూస్)



వెల్దండ మండలం ఉమ్మడి పోతేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పోచమ్మ తండాకు చెందిన రాత్లావత్.కామ్లు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. శనివారం మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, పోతేపల్లి సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 3 వేల రూపాయలు మృతుని భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా కొండల్ యాదవ్ మాట్లాడుతూ.. కామ్లు అకాల మరణం తీరని లోటని, మృతుని కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తుకారం నాయక్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలలో రిటైర్మెంట్ ఉద్యోగుల బకాయిల చెల్లించాలి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 23**

మహబూబాబాద్ జిల్లాలో
ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 22వ తేదీ నుండి మూడు రోజులపాటు జరిగిన సమ్మె సందర్భంగా స్పందించిన ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమ్మెను నివారించారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలలో రిటైర్మెంట్ ఉద్యోగుల బకాయిల చెల్లింపు అనే అంశం కూడా ఉన్నది. ముఖ్యమంత్రి, రవాణా శాఖ మంత్రి మూడు ప్రధాన సమస్యలను పరిష్కారం చేస్తూ మిగిలిన సమస్యలను ఈడి ల కమిటీ ద్వారా పరిష్కారం చేసుకోమని అన్ని యూనియన్లకు తెలుపగా మే 21వ తేదీన అన్నీ యూనియన్లతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల కమిటీ చర్చలు జరిపింది. అట్టి చర్చల్లో ఉన్నటువంటి విశ్రాంత ఉద్యోగుల బకాయిల చెల్లింపు విషయంలో దాటవేత ధోరణి ప్రదర్శిస్తూ 2017 సంవత్సరపు ఏరియర్స్ ఇవ్వాలంటే ఆర్థికంగా ఆర్టీసీ ఇబ్బందుల్లో ఉన్నది ఇంకా సంవత్సరం సంవత్సరంన్నర వరకు ఇచ్చే పరిస్థితి లేదంటూ దాటవేశారు. మేనేజ్మెంట్ గత ఏడు సంవత్సరాలుగా ఆర్టీసీ కార్మికులకు రావలసిన బకాయిలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నది. బకాయిలు రాక రిటైర్డ్ ఉద్యోగులు పిల్లల చదువులకు, అనారోగ్య



కారణాలకు, పిల్లల పెండ్లిలకు చేసిన అప్పులు తీర్చలేక నానా అవస్థలు పడుతున్నారు. ప్రతి నెల వచ్చే పిఎఫ్ పెన్షన్ రెండు, మూడు వేల తోని కుటుంబం గడువక అవస్థలు పడుతున్నారు. తక్కువ జీతాలతో అపాయింట్ అయి తక్కువ జీతాలతో రిటైర్ అయిన కార్మికుల పరిస్థితి నరకంలా ఉన్నది. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు ముఖ్యంగా 2017 వ సంవత్సరపు జీతభత్యాల సవరణ బకాయిలు, గ్రాట్యూటీ మరియు సెటిల్మెంట్ శాలరీ ఇలాంటి చెల్లింపులను పూర్తిగా నిలిపివేయడంతో అట్టి డబ్బుల కోసమే ఎదురు చూస్తూ ఇప్పటికి రాష్ట్రవ్యాప్తంగా గత ఐదు సంవత్సరాలలో 300 మందికి పైగా మరణించడం జరిగింది. గత సంవత్సర కాలంగా ఎన్నోసార్లు రిటైర్డ్ కార్మికులు సారథ్య కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత మార్గంలో మేనేజ్మెంట్ కు విన్నవించుకున్నప్పటికీ ఎలాంటి స్పందన లేకుండా మహాలక్ష్మి డబ్బుల ద్వారా ఏ నెల కా నెలలో కొనసాగిస్తూ రిటైర్డ్ ఉద్యోగులను కరివేపాకు వలే సవితి తల్లి ప్రేమ చూపిస్తూ పక్కన పెట్టారు. కాబట్టి సారథ్య కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా బకాయిల సాధన కొరకు 25 మే 2026 రోజున రాష్ట్రంలోని అన్నిడిపోల ముందు ధర్నాలు చేయాలని అదేవిధంగా కలెక్టర్ గారికి మెమొరాండం ఇవ్వాలని తెలిపారు. అందులో భాగంగా మహ,బాద్ డిపో కార్మికులందరూ ధర్నాకు సన్నద్ధంగా ఉండాలని ఈరోజు సన్నాక సమావేశాన్ని స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించడం జరిగింది. మహ,బాద్ డిపో కార్మికులందరూ 25వ తేదీన ఉదయం 9 గంటలకు డిపో వద్దకు వచ్చి ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అనంతరం డిపో మేనేజర్ గారికి వినతిపత్రం ఇవ్వాలని 11 గంటలకు జిల్లా కలెక్టర్ గారికి గ్రీవెన్స్ సెల్ ద్వారా రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను తెలపాలని ఇట్టి కార్యక్రమానికి మహ,బాద్ డిపో రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సన్నాక సమావేశ సందర్భంగా రాష్ట్ర ప్రతినిధి పట్టాభి లక్ష్మయ్య, జిల్లా ప్రతినిధులు గూడెల్లి బిక్షపతి, బాలనాగు నాగేశ్వరరావు, డిపో అధ్యక్షులు మాచర్ల సుధాకర్, ట్రెజరర్
ఎండీ . రంజాన్,బి . వెంకన్న, హరి కుమార్ గురుమూర్తి కృష్ణయ్య జగన్, సాదిక్, సురేంద్ర చారి సిహెచ్ వెంకన్న నరసింహారావు లు ఈ సందర్భంగా కోరారు.

# దైనందిన జీవితంలో వ్యాయామానికి కొంత సమయం కేటాయించాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 23, 2026 :**

ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కొంత సమయం వ్యాయామం, యోగ కు కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యువజన క్రీడా ముగింపు కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంతరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపల్ రమేష్, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా ఈనెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం





జరిగిందని తెలిపారు. 18వ తేదీన ఫిట్ ఢ యాక్టివ్ తెలంగాణ, మారథాన్ – ఫిజికల్ లిటరసీ, 19వ తేదీన కెరీర్ ఢ స్కిల్ డెవలప్మెంట్ – ఎం పవర్ స్కిల్స్, ఎం పవర్ ఫ్యూచర్, 20వ తేదీన యూత్ లీడర్ షిప్ సమ్మిట్, 21వ తేదీన ప్లే ఢ పార్టిసిపేట్ – స్పోర్ట్స్ డే, 22వ తేదీన సర్వ్ ఢ సపోర్ట్ – యూత్ ఫర్ క్లీన్ తెలంగాణ, 23వ తేదీన ఉద్యోగ సాధన – కనెక్టింగ్ టాలెంట్ విత్ ఆపర్చునిటీస్ వంటి కార్యక్రమాలను అధికారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలలో వివిధ జిల్లా శాఖల అధికారులు, క్రీడాకారులు, యువత, విద్యార్థులు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యకర జీవనశైలి, యువతకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించడం, మాదకద్రవ్యాల నియంత్రణ, నైపుణ్యాభివృద్ధి, ప్లాస్టిక్ రహిత సమాజం తదితర అంశాలపై చర్చలు, చిత్రలేఖన పోటీలు, సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికల అందజేత, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక కార్యక్రమాలు, స్పోర్ట్స్ డే వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని విభాగాలలో విజయవంతం చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం చిత్రలేఖనం, క్రీడ పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు వంటి అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, యువతి యువకులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా తిప్పర్తి శ్రీధర్ నియామకం

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 23**

కాంగ్రెస్ పార్టీ మహబుబాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మహబూబాబాద్ పట్టణంలోని గుమ్మడురు ప్రాంతానికి చెందిన తిప్పర్తి శ్రీధర్ ఎంపికయ్యారు. శుక్రవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ 33 జిల్లాల అధ్యక్షులను ప్రకటించారు. యువకులు, విద్యావం తులు, సామజిక స్పృహ కలిగిన వారికి ప్రాధాన్యత కల్పిం చినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో,దళిత ఉద్యమల్లో విద్యార్థి దశ నుండి తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించారు.గతంలో ఎన్ ఎస్ యు ఐ , యువజన కాంగ్రెస్ లో పని చేశారు. అని గత ఎన్నికల్లో పార్లమెంట్ ఇంచార్జ్ గా పనిచేసిన అనుభవం



ఆయనకు ఉంది. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి బాధ్యతలు కల్పించడం సంతోషంగా ఉందని అన్నారు. అగ్ర నాయకులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధిల ఆదేశాలకు అనుగుణంగా క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తనని నాకు ఈ యొక్క పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు సీతక్క,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎంపీలు వేం నరేందర్ రెడ్డి,బలరాం నాయక్,డీసీసీ అధ్యక్షులు, ఉమా మురళి నాయక్,జిల్లా ఎమ్మెల్యేలు డాక్టర్ మురళి నాయక్,విప్ రాంచంద్రనాయక్ కోరం కనకయ్య,యశస్విని రెడ్డి,గ్రంధాలయ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# బద్దేనాయక్ సేవా దృక్పథం ఎందరికో ఆదర్శం...

**-మానవ సేవయే మాధవ సేవకు ప్రతిరూపం .**
**-ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్, చైర్మన్, బద్దే నాయక్ కు.**
**-జీ తెలుగు న్యూస్ హెల్త్‌కేర్ అవార్డు ప్రదానం.**
**-ఆరోగ్యమే మహాభాగ్యం..**
**-అంతకంటే గొప్ప భాగ్యం రోగగ్రస్తుల సేవలో ఆ ట్రస్ట్ భాగస్వామ్యం కావడం.**
**-ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బద్దే నాయక్ సేవా కార్యక్రమాలపై.**
**-కేంద్ర మంత్రులు,తెలంగాణ గవర్నర్ ప్రశంశలు.**

**కుందుర్పి మే, 23, జన సముద్రం న్యూస్ ;**

అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్టు చైర్మన్,యం,బద్దేనాయక్ నేతృత్వంలో అనేక వందల వేల మందికి మానవ సేవే మాధవ సేవకు ప్రతి రూపం గా నిలిచి, వైద్య విద్యాపరంగా సేవలును చేరవేయడం ఆయన సేవా దృక్పథం ఎందరికో ఆదర్శంగా నిలిచారని, కేంద్ర మంత్రులు, గవర్నర్ సేవలును ప్రశంసించారు. ఈ నేపథ్యంలో
వైద్య–ఆరోగ్య రంగంలో విశేష సేవలు అందిస్తూ, సమాజ



శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఉత్తమ వైద్యులను, స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించేందుకు జాతీయ ప్రముఖ మీడియా సంస్థ జీ తెలుగు న్యూస్ ప్రతిష్టాత్మక అవార్డుల వేడుకను నిర్వహించింది. 2025–2026 సంవత్సరానికి ఆరోగ్య రంగంలో అద్భుతమైన సేవలందించిన పలువురు ప్రముఖులకు ఈ వేడుకలో పురస్కారాలను అందజేశారు.
ఈ కార్యక్రమంలో భాగంగా, క్షయ ,టి.బి వ్యాధిగ్రస్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం, వారి పునరావాసం కోసం నిరంతరం శ్రమిస్తూ, తమ ఉదారతను చాటుకుంటున్న 'ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్' ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకుంది.
కేంద్ర మంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ,
సమాజంలో వెనుకబడిన వారి కన్నీరు తుడవడమే నిజమైన దేశభక్తి.ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి , జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా శనివారం ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలకు తోడుగా ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ వంటి స్వచ్ఛంద సంస్థలు ఆరోగ్య మే మహాభాగ్యం అనే నినాదంతో అంతకంటే గొప్ప భాగ్యం రోగగ్రస్థులు సేవలో ఆ ట్రస్ట్ బాగ స్వామ్యం అయి టి.బి వ్యాధిగ్రస్తుల కోసం చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు.కేంద్ర మంత్రులును, ?గవర్నర్ ప్రత్యేక అభినందనలు. ఇన్ఫినిటీ చారిటబుల్ ?ట్రస్ట్ చైర్మన్ ,బద్దేనాయక్ సమాజంలో వెనుకబడిన, అనారోగ్యంతో బాధపడుతున్న వారి కోసం చూపిస్తున్న చొరవను




తెలంగాణ గవర్నర్ , శివ ప్రతాప్ శుక్ల ప్రత్యేకంగా అభినందించారు. బద్దేనాయక్ వారి సేవా దృక్పథం ఎందరికో ఆదర్శమని గవర్నర్ కొనియాడారు. విచ్చేసిన ప్రముఖులు ముఖ్య అతిథులువైభవంగా జరిగిన ఈ అవార్డుల ప్రధానోత్సవంలో రాజకీయ, వైద్య, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు :దామోదర రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి,డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల ,శాసనసభ్యులు, ప్రముఖ కంటి వైద్యులు,
అడ్లూరి ,లక్ష్మణ్ కుమార్, తెలంగాణ ప్రభుత్వ విప్, ధర్మపురి ,శాసనసభ్యులు,
ప్రీతి రెడ్డి ,మల్లారెడ్డి విద్యాసంస్థల చైర్‌పర్సన్,
సేవే పరమావధిగా..
ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులే మిన్న.
అవార్డు గ్రహీత, బద్దేనాయక్ మాట్లాడుతూ.. జీ తెలుగు న్యూస్ వారు తమ సేవలను గుర్తించి ఈ అవార్డును అందించడం బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. టి.బి వ్యాధిగ్రస్తులకు నాణ్యమైన పోషకాహారం, వైద్య సహాయం అందిస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపడమే తమ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తరిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.
వైద్య రంగంలో మానవత్వంతో సేవలందిస్తున్న మహనీయులను గుర్తించి, గౌరవించిన జీ తెలుగు న్యూస్ యాజమాన్యాన్ని, నిర్వాహకులను పలువురు అభినందించారు..

# జైపూర్,ఇందారం ప్రాంతాల్లో పోలీసుల విస్తృత తనిఖీలు,





**గంజాయి, డ్రగ్స్, వినియోగిస్తే కఠిన చర్యలు: జైపూర్ సిఐ కె. నవీన్ కుమార్, యువత సన్మార్గంలో పయనించాలి, జైపూర్ ఎస్సై ఎల్. భూమేష్**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 23, 2026:**

జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైపూర్ బస్ స్టాండ్,ఇందారం చౌరస్తా ప్రాంతం,ఆటో స్టాండ్ ప్రాంతం,పాన్ షాపులు,హోటళ్లు,టీ స్టాళ్లతో పాటు ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో జైపూర్ సీఐ కె.నవీన్ కుమార్, ఎస్ఐ ఎల్. భూమేష్, మంచిర్యాల నార్కోటిక్ టీమ్, నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి శనివారం రోజున విస్తృత తనిఖీలు నిర్వహించారు.
ఈ సందర్భంగా జైపూర్ సీఐ కె. నవీన్ కుమార్ మాట్లాడుతూ, పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గంజాయి రహిత రామగుండం కమిషనరేట్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీసులు పనిచేస్తున్నారని తెలిపారు.ముఖ్యంగా యువత గంజాయి, డ్రగ్స్ బారిన పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలను వినియోగించినా, విక్రయించినా నిర్భయంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలు,ప్రవర్తన, స్నేహితుల వివరాలు, అలవాట్లపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని సూచించారు.ఏవైనా అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ సందర్భంగా పలు పాన్ షాపులు, హోటళ్లలో నార్కోటిక్ డాగ్ సహాయంతో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నార్కోటిక్ టీమ్‌తో పాటు జైపూర్ పోలీసులు పాల్గొన్నారు.

# పాము కాటుతో తునికాకు కూలి మృతి

**మహబూబాబాద్ జిల్లా**

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం మే 23**

కర్నెగండి గ్రామానికి చెందిన మద్దెల పల్లవి వయసు 35 అనే మహిళ పాము కాటుకు గురై చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఘటన వివరాల్లోకి వెళ్తే కర్నగంటి గ్రామానికి చెందిన మద్దేల పల్లవి గురువారం రోజున తునికాకు సేకరణలో భాగంగా అడవికి వెళ్లి తునికి ఆకు సేకరిస్తుండగా చెట్ల మధ్యలో ఉన్న విషపూరితమైన పాము ఆమెను ఒక్కసారిగా కాటు వేసింది.గమనించిన తోటి కూలీలు వెంటనే ఆమెను ఇంటికి చేర్చి అత్యవసర చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించి అక్కడ వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ పాము విషం శరీరమంతా వ్యాపించడంతో పరిస్థితి విషమించి పల్లవి శుక్రవారం ఆస్పత్రిలోనే మృతి చెందారు. మృతురాలికి భర్త సారయ్య ఇద్దరు కుమారులు ఉన్నారు అప్పటివరకు కళ్ళముందే తిరిగిన తల్లి శవమై తిరిగి రావడంతో ఆ పిల్లలు కన్నీరు మునిరుగా విలపిస్తున్నారు



తల్లి మరణంతో ఆ పిల్లలు అనాధలుగా మిగిలిపోయారు పల్లవి మరణంతో కర్ణగంటి గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. మృతురాలి కుటుంబాన్ని తునికాకు కాంట్రాక్టర్ మరియు ప్రభుత్వం ఆదుకొని 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నరసాపురం క్లీన్ స్వీప్






**చీపురుతో నరసాపురం వీధులను శుభ్రం చేసిన ప్రముఖులు**

**నరసాపురం మే 23 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణాన్ని సుందరంగా మార్చే లక్ష్యంతో శనివారం 'క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పారిశుధ్య వేడుకలో ఇన్చార్జ్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పెద్దిరాజు స్వయంగా పాల్గొన్నారు. పట్టణ వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, చేత చీపుర్లు పట్టి రోడ్లను శుభ్రం చేయడం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే విధంగా పలు సూచనలు చేశారు. గత రెండు నెలలుగా నరసాపురం పట్టణాన్ని చెత్త సమస్య పీడిస్తున్న తరుణంలో అధికారులు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వినియోగదారులు దుకాణదారులు తగు సూచనలు చేసారు. అనంతరం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ వినియోగదారులు పల్దీన్ సింగల్ యూజ్ కవర్లు కాకుండా గుడ్డ సంచులు మార్కెట్ కి వచ్చేటప్పుడు తెచ్చుకొని వాటిని యూస్ చేసుకోవాలని పాల్తిని వాడకాన్ని పూర్తిగా మానివేయాలని సూచించారు.

# అగ్నికి ఆహుతైన మొక్కజొన్న పంట

**మహబూబాబాద్ జిల్లా**

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం మే 23**



గంగారం మండలం బావూరుకొండ గ్రామానికి చెందిన రైతులు ఆరబోసిన మొక్కజొన్న ధాన్యానికి అకస్మాత్తుగా మంటలు అంటుకున్నాయి. ఎండ తీవ్రతకు మంటలు క్షణాల్లో వ్యాపించడంతో ఆరబోసిన మొక్కజొన్న పంట పూర్తిగా కాలి బూడిద అయింది. కళ్ళముందే రైతులు కష్టపడి పండించిన పంట అగ్నికి ఆహుతి కావడంతో బాదిత రైతులు ఏం చేయాలో తోచక కన్నీరు మున్నిరవుతున్నారు. సమాచారం అందుకున్న స్థానికులు మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించినప్పటికీ అప్పటికే పంట పూర్తిగా కాలిపోయింది. ఈ అగ్ని ప్రమాదంలో దాదాపు నాలుగు లక్షల రూపాయల మేర పంట నష్టం జరిగినట్లు రైతులు తెలిపారు. కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలాలలో ప్రభుత్వం ఒక అగ్నిమాపక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని తరచూ ఈ మండలాలలో అగ్ని ప్రమాదాల వల్ల పలుమార్లు ఇండ్లు పంటలు కాలిపోతున్నాయని అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంటే పూర్తి ఆస్తి నష్టం జరగకుండా ఉంటుందని వెంటనే ప్రభుత్వం స్పందించి ఫైర్ స్టేషన్ ను మంజూరు చేయాలని మండల వాసులు కోరుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు.

## గుట్టు చప్పుడు కాకుండా భారీ టేకు వృక్షాల నరికివేత

**జన సముద్రం న్యూస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కండ్లే శ్రవణ్ కుమార్**




మే 22 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని పైడిపల్లి బీట్లోగల మంచిర్యాల టు ఆదిలాబాద్ వెళ్లేరోడ్డు పక్కనే సుమారు రోడ్డుకు ఐదు మీటర్ల దూరంలోనే భారీ టేకు చెట్లను దుండగులు రంపలతో కోసుకొని పోతున్నప్పటికీ అటవీ శాఖ అధికారులు ఏం చేస్తున్నారని జన్నారం మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు రోడ్డు పక్కనే ఇన్ని భారీ టేక్ చెట్లను దుండగులు తీసుకు వెళ్తున్నప్పటికీ ఇంకా ఆ బీట్లో లోపల ఎన్ని చెట్లు నరికివేతకు గురయినాయో అని అంటున్నారు ఇంత జరిగిన అధికారులు ఏం చేస్తున్నారని లేదా అటవీ శాఖ అధికారులకు కలప స్మగ్లర్లకు ఏమన్నా సంబంధం ఉందా ఏమో అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి తక్షణమే దీనిపై. సి. సి ఎఫ్ .మంచిర్యాల డి.ఎఫ్ ఓ. జన్నారం ఎఫ్.డి.ఓ.ఎఫ్.ఆర్.వోలు. ఆ బీట్లో పనిచేసే బీట్ ఆఫీసర్ .ఎఫ్.ఎస్.ఓ లపై తక్షణమే చర్యలు తీసుకొని మరోసారి ఇలాంటి కలప నరికివేతకు గురికాకుండా కాపాడాలని జన్నారం మండల ప్రజలు కోరుచున్నారు



# ఒట్టు... నేను రహస్యంగా పెళ్లి చేసుకోను!

నేను రహస్యంగా పెళ్లి చేసుకోను... ఇది నా ప్రామిస్ అంటున్నారు బాలీవుడ్ కథానాయిక కంగన. ఇటీవలే ఆమె 'క్వీన్' చిత్ర సీక్వెల్ కోసం రంగంలోకి దిగారని సన్నిహిత వర్గాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఆమె వివాహిత మహిళ లుక్‌లో హడావుడిగా కారు ఎక్కుతున్న ఓ వీడియో నెట్టింట వైరల్ అయ్యింది. దీంతో కంగనా రహస్యంగా పెళ్లి చేసుకున్నారా? అంటూ సోషల్ మీడియాలో చర్చమొదలైంది. దీంతో కంగన తనదైనశైలిలో దీనికి సంబంధించి ఇన్‌స్టా స్టోరీలో బదులిచ్చారు.

"నేను చేస్తున్న క్యారెక్టర్ మేకప్‌లో ఉన్నప్పుడే ఎవరో నా ఫొటోను తీశారు. ఇప్పుడు నాకు చాలా ఫోన్ కాల్స్ వస్తున్నాయి. కానీ, పెళ్లి చేసుకున్న మహిళగా కనిపించడంలో అంత పెద్ద విషయం ఏముంది? సినిమాల్లో నటీనటులు అన్ని రకాల పాత్రలు పోషిస్తారు. నేనేమి రహస్యంగా పెళ్లి చేసుకోను, ఇది నా ప్రామిస్" అని రాసుకొచ్చారు. కంగనా 'క్వీన్' మొదటి చిత్రంలో వివాహం రద్దయి విదేశాలకు వెళ్లిన మహిళగా కనిపించారు. ఇప్పుడు వైరల్ అయిన వీడియోతో ఆమె సీక్వెల్‌లో వివాహిత స్త్రీగా కనిపించి ప్రేక్షకుల్ని అలరించనున్నారని తెలుస్తోంది.

ఏదేమైనప్పటికీ కంగనా పాత్ర గురించి పూర్తి వివరాలు తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి ఉండాల్సిందే. కంగనా తదుపరి 'భారత భాగ్య విధాత' అనే చిత్రంతో వచ్చే నెల 12న ప్రేక్షకుల్ని పలకరించనున్నారు.




# ఈరోజును జీవితంలో మర్చిపోలేను
## - నాగార్జున స్పెషల్ పోస్ట్

తన జీవితంలో 'మే 23' ఎప్పటికీ ప్రత్యేకమేనని అగ్ర కథానాయకుడు నాగార్జున అన్నారు. అందులోనూ ఈ ఏడాది మరీ స్పెషల్ అని తెలిపారు. తన మొదటి చిత్రం 'విక్రమ్' విడుదలై నేటికి 40 ఏళ్లు అయిన సందర్భంగా ఆయన పోస్ట్ పెట్టారు. తనను ఆదరిస్తున్న అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.

"అందరికీ ధన్యవాదాలు. మే 23.. నేను ఎప్పటికీ మర్చిపోలేని రోజు.. మా నాన్న చివరి చిత్రం (మనం) 2014లో ఈరోజే విడుదలైంది. నాన్నతో పాటు నాగచైతన్య, అఖిల్‌లతో నటించే అవకాశం ఆ సినిమాతోనే దక్కింది. ఇక 40 ఏళ్ల క్రితం ఇదే రోజు నా మొదటి చిత్రం 'విక్రమ్' విడుదలైంది. మిమ్మల్ని అలరించడం కోసం, మీ ప్రేమాభిమానాలు పొందడం కోసం నేను ఇండస్ట్రీకి వచ్చాను. 'విక్రమ్' నాకు ఎంతోమంది అభిమానులను దగ్గర చేసింది. ఇన్నేళ్లుగా నాకు అండగా నిలిచిన అభిమానులందరికీ నా కృతజ్ఞతలు. భవిష్యత్తులో మరిన్ని మే 23లను ఇలానే సెలబ్రేట్ చేసుకోవాలని కోరుకుంటున్నా" అని నాగార్జున తన పోస్ట్‌లో పేర్కొన్నారు. నాగార్జున హీరోగా మధుసూధనరావు తెరకెక్కించిన చిత్రం 'విక్రమ్' 1986 మే 23న విడుదలై విజయాన్ని అందుకుంది. 1983లో బాలీవుడ్‌లో విడుదలైన 'హీరో' సినిమాకు రీమేక్‌గా రూపొందింది. ప్రస్తుతం కింగ్ తన 100వ సినిమాతో బిజీగా ఉన్నారు. తమిళ దర్శకుడు రా.కార్తీక్ తెరకెక్కిస్తున్నారు. 'కింగ్ 100' అనే వర్కింగ్ టైటిల్‌తో ప్రచారంలో ఉంది. నాగార్జున ఇందులో పలు రకాల గెటప్పుల్లో కనిపిస్తారని, ఆయన పేరు చెప్పగానే శివ, రక్షకుడుతోపాటు, 'కూలీ'లో పోషించిన సైమన్ లాంటి స్టైలిష్ పాత్రలు గుర్తొస్తాయని, వాటన్నిటినీ గుర్తుచేసేలా 'కింగ్ 100' ఉంటుందని దర్శకుడు ఇటీవల తెలిపారు.



# 'జన నాయగన్' ఇప్పటికీ సెన్సార్ అవ్వలేదు: నిర్మాత

విజయ్ కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'జన నాయగన్'. సంక్రాంతి కానుకగా రావాల్సిన ఈ సినిమా ఇప్పటికీ విడుదలకు నోచుకోలేదు. సెన్సార్ విషయంలో కోర్టుల చుట్టూ తిరగ్గా, ఫైనల్ కమిటీ ఈ మూవీని చూసి, సర్టిఫికెట్ ఇవ్వాల్సిఉంది. ఈ ప్రక్రియ ఇప్పటికీ పూర్తికాలేదని నిర్మాత వెంకట్ కె.నారాయణ అన్నారు. విజయ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా ఈ వ్యవహారం ఓ కొలిక్కి రాకపోవడం గమనార్హం. తొలుత ఈ విషయమై స్పందించడానికి నిర్మాత నారాయణ సంశయం వ్యక్తంచేయగా, ఆ తర్వాత సెన్సార్ అవ్వలేదని స్పష్టంచేశారు."జన నాయగన్' గురించి మాట్లాడానికి ఇది సరైన వేదిక కాదు. నేను ఆలయ దర్శనానికి వచ్చాను. కానీ, ఒక విషయం చెప్పాలనుకుంటున్నా. ఇప్పటికీ సెన్సార్ సర్టిఫికెట్ రాలేదు. దానికోసమే వేచి చూస్తున్నాం. త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించి, సినిమాను ప్రేక్షకుల ముందుకుతీసుకొస్తాం. ఇంతకుమించి మాట్లాడటానికి ఇది వేదిక కాదు" అని అన్నారు.

# అలాంటోడిని ఎవరూ ఓడించలేరు: పూరి జగన్నాథ్



ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ 'పూరి మ్యూజింగ్స్' పేరిట ఆసక్తికర విషయాలు పంచుకుంటున్న సంగతి తెలిసిందే. తాజా ఎపిసోడ్‌లో యాటిట్యూడ్ గురించి మాట్లాడారు. రైట్ యాటిట్యూడ్ ఉన్నోడిని ఎవరూ ఓడించలేరంటూ స్ఫూర్తినింపే ప్రయత్నం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే?

"నీ యాటిట్యూడ్ వల్ల నీ చుట్టూ ఉన్న ప్రపంచం మారిపోదు. కానీ, నీలోని ప్రపంచం మారుతుంది. ఒక పెను తుపానులో రెండు ఇళ్లు సముద్రంలో కొట్టుకుపోయాయి. అన్నీ కోల్పోయి ఒకడు ఏడుస్తుంటే.. ఇంకొకడు ఏదో చెట్టు కొమ్మను పట్టుకుని వేలాడుతూ నవ్వుతూ కనిపిస్తాడు. ఒకడు కుంగిపోతాడు. మరొకడు బతికాననుకుంటాడు. మీకు నెగెటివ్ మైండ్ ఉంటే దీవెనలు కూడా దరిద్రంగా అనిపిస్తాయి. అదే మీరు కాన్షియస్ మైండ్ (స్పృహతో ఉన్న మనసు)తో ఉంటే కష్టాలు కూడా అవకాశాల్లా కనిపిస్తాయి. ప్రపంచంలో ఏదీ నీకు మాత్రమే వ్యతిరేకంగా జరగదు. ప్రపంచంలో ఏవేవో జరుగుతుంటాయి. అందులో నువ్వు కూడా ఉన్నావంతే. అలాంటప్పుడే మన యాటిట్యూడ్ సాయం చేస్తుంది. ఆ తుపానులో నువ్వు బాధ పడతావా? అనుభూతి చెందుతావా? అన్నది నీ ఇష్టం. ప్రతి దానికీ కంప్లైంట్ చేసుకుంటూ పోతే నీకే నష్టం.

ఎప్పుడూ ఏడుస్తూ బతకాలి అని అనుకున్న వారికి చుట్టూ వేల కారణాలు కనిపిస్తాయి. బయట జరిగేదేదీ మన చేతిలో ఉండదు. కానీ, దానిపై ఎలా స్పందించాలనేది మాత్రం మన చేతిలోనే ఉంటుంది.

రైట్ యాటిట్యూడ్ ఉన్నోడిని ఎవరూ ఓడించలేరు. ఎందుకంటే వాడు జీవితానికి ఎదురెళ్లడు. జీవితమనే నదిలో ఒదిగిపోతూ కొట్టుకుపోతున్నాడు. వాడిని ఎవరూ ఏమీ చేయలేరు. వర్షంలో తడవాల్సి వస్తే తడువు. ఎండలో ఉండాల్సి వస్తే ఉండిపో. అప్పుడే నీలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

ప్రతి దానికీ భయపడే లక్షణం ఉంటే నెమ్మదిగా మార్చుకోండి. భయపడకపోతే ఇదే జీవితంలో మీ అనుభవం మరోలా ఉంటుంది. ఇక్కడ ఎవరూ పర్‌ఫెక్ట్ కాదు. మన క్యారెక్టర్ ఎలా ఉన్నా ఫర్వాలేదు. ఒరిజినల్‌గా ఉంటే చాలు. ఎవరి కోసమూ యాక్ట్ చేయాల్సిన పనిలేదు. మీ కాన్ఫిడెన్స్ లెవల్ మీ సింప్లిసిటీలో అర్థమవుతుంది. మన కష్టాలన్నింటినీ తట్టుకోవాలన్నా.. పడి లేవాలన్నా.. పరిగెత్తాలన్నా మనకు కావాల్సింది యాటిట్యూడ్" అని పేర్కొన్నారు.



# 'సలార్ 2' సెట్స్‌పైకి అప్పుడే!

ప్రస్తుతం ప్రభాస్ చేతిలో మూడు సినిమాలున్నాయి. వీటిలో 'ఫౌజీ' ముగింపు దశలో ఉండగా.. 'స్పిరిట్', 'కల్కి..' సీక్వెల్ చిత్రాలు ఇటీవలే చిత్రీకరణ ప్రారంభించుకున్నాయి. దీనితో పాటు 'సలార్ 2' చేయాల్సి ఉండగా.. ఇది ఉంటుందా అనే దానిపై అనేక అనుమానాలు నెలకొన్నాయి. ఇక ఇటీవల దర్శకుడు ప్రశాంత్ నీల్ తాను త్వరలో ఓ మైథలాజికల్ సినిమా చేస్తానని చెప్పడంతో 'సలార్' సీక్వెల్ ఉండకపోవచ్చేమోనన్న ప్రచారం మరింత ఊపందుకుంది. దీంతో ఈ అంశంపై దర్శకుడు ప్రశాంత్ స్పష్టత ఇచ్చారు. ప్రస్తుతం తాను ఎన్టీఆర్‌తో చేస్తున్న 'డ్రాగన్' పూర్తి కాగానే.. 'సలార్ 2' ప్రారంభమవుతుందని వెల్లడించారు. దీంతో ఇదిప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ప్రస్తుతం ప్రశాంత్ – ఎన్టీఆర్ కలయికలో వస్తున్న 'డ్రాగన్' సినిమా వచ్చే ఏడాది ఆరంభం కల్లా పూర్తి కానున్నట్లు తెలుస్తోంది. ఈలోగా ప్రభాస్ కూడా 'ఫౌజీ'తో పాటు 'స్పిరిట్'ని ముగించే అవకాశముంది. కాబట్టి 'సలార్ 2: శౌర్యాంగపర్వం' 2027 చివరి నాటికి సెట్స్‌పైకి వెళ్లొచ్చని సంకేతాలందుతున్నాయి.



# ఆదర్శకుటుంబంలోకి నివేద!

కథానాయకుడు వెంకటేశ్.. దర్శకుడు త్రివిక్రమ్ కలయికలో రూపొందుతున్న చిత్రం 'ఆదర్శ కుటుంబం: హౌస్ నెం 47'. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శ్రీనిధి శెట్టి కథానాయిక. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమాలోకి కొత్తగా మరో అందం చేరినట్లు తెలుస్తోంది. నటి నివేదా పేతురాజ్ ఇందులో ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఇది త్రివిక్రమ్‌తో ఆమెకి రెండో సినిమా. తను గతంలో ఆయన దర్శకత్వంలో 'అల.. వైకుంఠపురములో' సినిమాలోనూ ముఖ్య పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఇక ప్రస్తుతం తుది దశ చిత్రీకరణలో ఉన్న ఈ 'ఆదర్శ కుటుంబం' అక్టోబరులో తెరపైకి వచ్చే అవకాశముందని ప్రచారం వినిపిస్తోంది. ఇది కుటుంబ అంశాలతో ముడిపడిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతోంది.



## అడిగొప్పల శ్రీనివాసరావు కుమారుడికి 5 లక్షల రూ.ల ఇన్సూరెన్స్ కవరేజ్ అందజేసిన ఎమ్మెల్యే జూలకంటి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 23 ;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక "ప్రజా దర్బార్ " కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న అడిగొప్పల శ్రీనివాసరావు (16వ వార్డు) ప్రమాదవశాత్తు చనిపోయిన అతనికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కవరేజ్ ని వారి కుమారుడు అడిగొప్పల విజయ్ కుమార్ కి శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు ఇంచార్జ్ సంభోజు వేణు పాల్గొన్నారు.

## ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, మే 23 ;**
మాచర్ల పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్ నందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీఫ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని ప్రాంతాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన వాతావరణం సాధ్యపడుతుందని ప్రజలకు అవగాహన పరిచి, ప్రధాన రహదారిపై ఉన్న వ్యర్థాలను పారిశుధ్య కార్మికులు, అధికారులు కూటమి పార్టీల శ్రేణులతో కలిసి తొలగించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, టీడీపీ యువ నాయకులు గౌతమ్ రెడ్డి తోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, యెనుముల కేశవరెడ్డి, వజ్రం నాయక్, షేక్ జానీ భాష, దొడ్డా చందు, చల్లా రాజారత్నం పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కేశవరెడ్డి




**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 23 ;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ కాలనీ 5వ వార్డు కి చెందిన టిడిపి కార్యకర్త పొదిలి వెంకటేష్ అనారోగ్య కారణంగా మరణించటం జరిగింది. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, మట్టి ఖర్చు నిమిత్తం10,000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మహేంద్ర ట్రాక్టర్ ను ప్రారంభించిన కేశవరెడ్డి




**జనసముద్రంన్యూస్, మాచెర్ల, మే 23;**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ కి చెందిన వలి నూతనంగా కొనుగోలు చేసిన మహేంద్ర ట్రాక్టర్ ని మాచర్ల పట్టణ టిడిపి సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో ఎల్కతుర్తి అభివృద్ధి దిశగా అడుగులు పొన్నం ప్రభాకర్‌కు ఘన పాలాభిషేకం : కాంగ్రెస్ నాయకులు

**ఎల్కతుర్తి మే 23,(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ప్రతి ఇంటికి మంచినీరు అందించేందుకు జిల్లా ఖనిజ అభివృద్ధి నిధి (డీఎంఎఫ్‌టీ) ద్వారా రూ.30 లక్షలు మంజూరు చేయించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతగా శుక్రవారం ఎల్కతుర్తి అంబేద్కర్ సర్కిల్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లోఘనంగా పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు.
**ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ,** మంత్రి పొన్నం ప్రభాకర్ ఎల్కతుర్తి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నారని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు డీఎంఎఫ్‌టీ నిధుల ద్వారా రూ.30 లక్షలు మంజూరు చేయించడం ప్రజలకు ఎంతో మేలు చేసే నిర్ణయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు



మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు.
అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, పేదలకు సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతోందని నాయకులు పేర్కొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో ఎల్కతుర్తి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు నినాదాలు చేశారు.

## తెలంగాణ యాత్రికుని కి అసస్వత



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 23:**
తెలంగాణ రాష్ట్రం బోరు గ్రామ్ గ్రామానికి చెందిన ముత్తన్న (48) అసస్వతకు గురై శనివారం ఒంటిమిట్ట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. తిరుమల వెళ్లి తిరిగి వస్తుండగా ఒంటిమిట్ట చేరుకున్న తర్వాత ముత్తన్న అసస్థకు గురయ్యాడు ఆయన కుటుంబ సభ్యులు ఒంటిమిట్ట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

## ఘనంగా జరిగిన నాగజ్యోతి దుర్గా గంగా భవాని మాత 13వ వార్షికోత్సవ మహోత్సవం పాల్గొన్న యాగంటి మల్లిఖార్జునరావు

**జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, పల్నాడు జిల్లా, మే 23 ;**
దుర్గి మండలంలోని శ్యామరాజుపురం గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీ నాగజ్యోతి దుర్గా గంగా భవాని మాత 13వ వార్షికోత్సవ మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ముందుగా యాగంటి మల్లిఖార్జునరావు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమార్చన, అభిషేకం చేశారు.
గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.
అనంతరం యాగంటి మల్లికార్జున రావు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులకు, పేదలకు స్వయంగా వడ్డించి అన్నప్రసాద వితరణ చేశారు.




ఈ సందర్భంగా యాగంటి మల్లికార్జున రావు మాట్లాడుతూ.. శ్యామరాజపురంలో స్వయంభువుగా వెలసిన నాగజ్యోతి దుర్గా గంగా భవాని మాత ఆశీస్సులు మన అందరిపై ఎల్లప్పుడూ ఉండాలి. అమ్మవారి కృపతో మన మాచర్ల నియోజకవర్గం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి. పేదవాడి ఆకలి తీర్చడం అన్నదానం కంటే గొప్ప సేవ లేదు. ఎన్టీఆర్ చూపిన బాటలో, చంద్రబాబు గారి స్ఫూర్తితో మన వంతు సేవగా ప్రతి ఏటా ఇక్కడ అన్నదానం నిర్వహిస్తున్నాము అని అమ్మవారి దయతో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది" అని యాగంటి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దుర్గి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నారయ్య, బూత్ ఇంచార్జి బుజ్జి, గ్రామ టీడీపీ అధ్యక్షులు డాన్ శీను, గ్రామ మాజీ సర్పంచ్ తాటి రామారావు, కండె నాగేశ్వరరావు, డీలర్ నాగేశ్వరరావు, సీతయ్య, హనుమంతరావు,మరియుగ్రామకూటమి నాయకులు కార్యకర్తలు, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## దొరసానిపాడులో ఘనంగా 'వికసిత్ భారత్' అవగాహన కార్యక్రమం... కూలీల సమస్యలు తెలుసుకున్న బీజేపీ నేతలు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 23 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల మండలం, దొరసానిపాడు గ్రామంలో శనివారం 'వికసిత్ భారత్' సంకల్ప యాత్రలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పార్లమెంటు సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆశీస్సులతో, బీజేపీ మండల యువమోర్చా అధ్యక్షులు రాయపాటి ఎన్.వి. శివరాజు చౌదరి నేతృత్వంలో
ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి, అక్కడి కూలీలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి పూర్తిస్థాయిలో వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కేంద్ర పథకాలు అందేలా చూడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నాయకులు అడిగి



తెలుసుకున్నారు. ఈ సమస్యలను ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ప్రజలకు భరోసా ఇచ్చారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.
ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, కూలీలందరికీ చల్లని మజ్జిగ, కూల్ డ్రింక్స్ ,బిస్కెట్లను పంపిణీ చేశారు. మోదీ పరిపాలనలో ప్రజలంతా సుభిక్షంగా, చల్లగా ఉండాలని వారు ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో గంజి రామారావు, మిడత



నాగేశ్వరరావు, నిడమర్తి సత్యకుమార్, మైలు శ్రీనివాస్, ముల్లంగి ఈశ్వర్ రెడ్డి, అబ్బ దాసరి నాగు, అప్పలరాజు మణిమాల చింతయ్య, బాణం వినోద్, సొంగ వీరాంజనేయులు, మెట్టపల్లి మాణిక్యాలరావు, మల్లవరపు సూర్య, కోట రాము, మద్రాస్ బేబీ, మండల ప్రధాన కార్యదర్శి కనుమూరు యామిని తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు మండల యువమోర్చా అధ్యక్షులు రాయపాటి శివరాజు చౌదరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


## పేదల ప్రాణాలకు సీఎం సహాయనిధి భరోసా బాధితులకు రూ.60 వేల చెక్కుల అందజేత

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మే 23**
మల్కాజిగిరి డివిజన్‌కు చెందిన పలువురు అనారోగ్య బాధితులు వైద్య ఖర్చులు భరించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది.
ఈ మేరకు:
నాగేష్ రూ.9,000/-
మాధవేని శ్రీనివాస్ రూ.24,000/-
సట్ల బిక్షం రూ.27,000/-
మొత్తం రూ.60,000/- విలువైన చెక్కులను ఈ రోజు బోయిన్‌పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్రి రాజశేఖర్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ తో కలిసి బాధిత కుటుంబాలకు అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజలు డబ్బుల కొరతతో వైద్యం ఆపాల్సిన పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం



సహాయనిధిని అందుబాటులో ఉంచిందన్నారు.
తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ప్రాణాధారంగా నిలుస్తోందని పేర్కొన్నారు.
ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలుస్తూ, నిరుపేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జేఏసీ వెంకన్న, సుధాకర్, చోటు, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధల మధ్య శ్రీ పెద్దమ్మ తల్లి, బొడ్రాయి పండుగ మహోత్సవాల్లో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ మే 23**
ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని బండ మాదారం గ్రామంలో నిర్వహించిన శ్రీ పెద్దమ్మ తల్లి మరియు బొడ్రాయి పండుగ మహోత్సవ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ కి ఘన స్వాగతం పలికారు.
అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ, గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేశారు.
పండుగలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని ఎంపీ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మూడవరోజు కొనసాగిన రోడ్డు ఆక్రమణలు తొలగింపు.

**కుందుర్పి మే, 23,జనసముద్రం న్యూస్ :**
కుందుర్పి లో ఆ ప్రధాన రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీ కాలువల పైన కొంతమంది వ్యాపారం దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. తద్వారా మండల ప్రత్యేక అధికారి ఎంపీడీవో, ఈ, లక్ష్మీ శంకర్ కుందుర్పి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎల్లక్క అధికారుల ఆధ్వర్యంలో మూడవ రోజు బెంగళూరు బేకరీ నుంచి వెట్టి హనుమంతప్ప ఇంటి వరకు
అక్రమణలను జెసిబి సహాయంతో శనివారం అధికారులు ఎట్టకేకల తొలగించారు.
అదేవిధంగా డ్రైనేజీ కాలువలను పూడికలను
అక్రమణలను అధికారులు తొలగిస్తామన్నారు. దీంతో కాస్త ఇరుకుగా ఉన్న రోడ్డును విశ్రమంగా వెడల్పు కాగా గ్రామ ప్రజలు మండల ప్రజలు అధికారులను చాలా మంచి పని చేశారని హర్షించి అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ డ్రైనేజీ నీరు కాలువను పూడిక



పేరుకుకోపోయినఆనీరంతా రోడ్డుపైన ప్రవహించగా ప్రజలు చాలా ఇబ్బంది పడేవారు అన్నారు.
అంతేకాకుండా రోడ్ల దృష్ట్యా వాహనాలు బస్సులు సంచారం అధికం కాగా ప్రజలు సంచారం ఇతర వాహనాలు రాకపోకలు అధికంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడడం ప్రజలు తీవ్ర ఇక్కట్లు ను ఎదుర్కొనే వారన్నారు.
మన గ్రామ అభివృద్ధి పనులను సహకరించాలి తప్ప వ్యతిరేకించకూడదని సూచించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక మండ్లి చెరువు నాయకులు, సాగునీటి సంఘం అధ్యక్షులు, పి, లక్ష్మణమూర్తి,సెల్లురురంగనాథ,జిరామాంజనేయులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నూతన వైద్యాధికారిగా డాక్టర్ భవాని బాధ్యతలు స్వీకరణ


స్వాగతం పలుకుతున్న సిబ్బంది


డా. వి. భవాని

**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే23/ జనసముద్రం న్యూస్ :**
సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన వైద్యాధికారిగా డాక్టర్ వి. భవాని శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన డాక్టర్ ఏవీకే చైతన్య గారు పైచదువుల నిమిత్తం వెళ్లడంతో ఖాళీ అయిన ఈ స్థానంలో ఆమె నియమితులయ్యారు. ఈ సందర్భంగా పీహెచ్సీ వైద్యాధికారులు డాక్టర్ ఎమ్. శైలజ రాణి, డాక్టర్ ఆర్. జగదీష్ కృష్ణ, ఎమ్ పిహెచ్ ఒ వై.ఎస్. రాయుడు, పిహెచ్ ఎన్ కె. ఆదిలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ కె. సుధాకర్ మరియు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అంతా కలిసి డాక్టర్ భవాని పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు.

# శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో భోజనాల పంపిణీ కార్యక్రమం






**జనసముద్రంన్యూస్, కారంపూడి, మే 23;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమానికి ఈవారం దాతలుగా చిటిప్రోలు. ప్రవీణ్ కుమార్ ధర్మపత్ని ధనలక్ష్మి శివ సాయి ఆర్యభవన్ (మంగళగిరి), చిటిప్రోలు సత్యనారాయణ (సత్యం) ధర్మపత్ని రత్నకుమారి మాచవరం, ఇల్లూరి వెంకట అజయ్ కుమార్ జ్ఞాపకార్థం సహకరించినవారు ఇల్లూరి పుల్లయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మి ఒప్పిచర్ల వాస్తవ్యులు వీరందరూ కలిసి ఈ వారం దాతలుగా అన్నప్రసాద భోజనాలకు సహకారం అందించారు, ఇల్లూరి పుల్లయ్య మాట్లాడుతూ.. నారాయణ సేవ అన్నదాన కార్యక్రమం చాలా మంచి సేవా కార్యక్రమాన్ని అందరూ స్పందించి ఇటువంటి కార్యక్రమాలకు ముందుకు నడిపించాలని కొనియాడారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ ఫౌండర్. భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, పల్లా పద్మ, చింతల శారద, సూరే ధనలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, ఆతుకూరి అంజిని, బళ్లారి పార్వతి, కోట వరలక్ష్మి, సముద్రాల పద్మ, యక్కల రమాదేవి తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణానికి మట్టి మాఫియా అడంకి

## నిర్మాణ దశలో ఉన్న రహదారిపై రెచ్చిపోతున్న మట్టి మాఫియా





**భీమవరం మే 23 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనంజయ్**
పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం పెద్దగారువు నుంచి వెంప మార్గంలో ప్రజలకు ఇబ్బందులు పెద్దగారువు నుంచి వెంప గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులకు మట్టి మాఫియా అడంకిగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రహదారి పనులు కొనసాగుతున్న సమయంలో అక్రమంగా మట్టి రవాణా జరగడంతో ఆర్ అండ్ బి రహదారి పై భారీ వాహనాల రాకపోకలు పెరిగి నిర్మాణ పనులకు అంతరాయం కలుగుతోందని తెలిపారు. భారీ ట్రాక్టర్లు, టిప్పర్లు తరచూ మట్టి తరలించడం వల్ల కొత్తగా వేసిన రహదారి దెబ్బతింటోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల రహదారి కుంగిపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది.
అక్రమ మట్టి తవ్వకాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. వెంటనే మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకొని రహదారి నిర్మాణ పనులు సజావుగా పూర్తి చేసేలా చూడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# టీబీ నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం అవసరం : డాక్టర్ దుర్గాదేవి





**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, మే:23**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు టీబీ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించి ముందస్తు పరీక్షలు నిర్వహించడం ద్వారా క్షయ వ్యాధి నిర్మూలన సాధ్యమవుతుందని బిక్కవోలు పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ ఎం. దుర్గాదేవి పేర్కొన్నారు.
బిక్కవోలు మండలంలోని సచివాలయం-2 పరిధిలో శనివారం నిర్వహించిన “100 రోజుల టీబీ ముక్త్ భారత్ అభియాన్ జన్ భాగీదారి” కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ టీబీ వ్యాధి ప్రాణాంతకం కాదని, సరైన చికిత్సతో పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ప్రజలు వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.
మండలంలోని హైరిస్క్ గ్రామాల్లో హ్యాండ్ హెల్డ్ ఎక్స్రే యంత్రంతో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, అవసరమైన వారికి నాట్ పరీక్షలు కూడా చేస్తున్నామని ఆమె వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న టీబీ నిర్మూలన కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు.
ఈ సందర్భంగా ఎస్టీఎస్ బి. మహేష్‌బాబు మాట్లాడుతూ గ్రామస్థులందరికీ స్క్రీనింగ్ నిర్వహించి, అనుమానితులకు ఎక్స్‌రేలు, నాట్ పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు.
కార్యక్రమంలో భాగంగా బిక్కవోలు-2 గ్రామంలో 59 మందికి, బలభద్రపురంలో 41 మందికి హ్యాండ్ హెల్డ్ ఎక్స్రే పరీక్షలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఎస్టీఎల్ఎస్ కె. అమృతవల్లి,ఎంఎల్‌హెచ్‌పీ మనీషా, ఎంఎల్‌హెచ్‌పీ కళ్యాణి, ఏఎన్ఎమ్ ఎం. రత్నకుమారి, ఎంపీహెచ్ఏ కృష్ణంరాజు, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోవింద నామస్మరణతో మారుమోగిన ‘చిన్న వెంకన్న క్షేత్రం.








**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 23**
**ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు.
తెల్లవారుజాము నుంచే క్షేత్ర పరిసరాలు గోవింద నామస్మరణతో మారుమోగాయి.
భక్తుల రద్దీ కారణంగా తూర్పు రాజగోపురం, అనివేటిమండపం,వైకుంఠక్యూకాంప్లెక్స్‌లుకిక్కిరిసిపోయాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. ప్రసాదం కౌంటర్లు, కళ్యాణ కట్ట , ఉచిత ప్రసాద వితరణ కేంద్రాల వద్ద భక్తుల రద్దీ పెరిగింది.
వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక క్యూలైన్ల ద్వారా దర్శనం కల్పించారు.
క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ,సిబ్బంది ఎప్పటికప్పుడు త్రాగునీరు, వడ జావా అందజేశారు.
నిత్య అన్నదాన పథకంలో వేలాదిమంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయంలో జరిగిన శ్రీవారి నిత్య కల్యాణంలో 110 జంటలు పాల్గొన్నారు.ఆలయ కార్యనిర్వాహణ అధికారి వి. త్రినాథరావు అన్ని విభాగాల పనితీరును స్వయంగా పర్యవేక్షించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా సిబ్బందికి ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

# మే 23 సముద్రం న్యూస్ ఉమ్మడి గుంటూరు జిల్లా స్టాపర్ బాలకృష్ణ అవషయామంచి ఆరోగ్యశీ ప్రజల దేయం : మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు

**- సరికొత్త మార్పుతో, VO): సరికొత్త మార్పుతో, సుందరమైన మరియు ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకమైన “ఆపరేషన్ క్లీన్ స్వీప్“ (Operation Clean Sweep) కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.**

**జనసముద్రం న్యూస్ , మే 23**
మే 23 నుండి జూన్ 20 వరకు.. అంటే దాదాపు నాలుగు వారాల పాటు సుదీర్ఘంగా ఈ ప్రత్యేక పరిశుభ్రత డ్రైవ్ కొనసాగనుంది. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.
పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వం మాత్రమే చేయాల్సిన పని కాదు.. ఇది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. “ఇది నా బాధ్యత.. నా ఊరు, నా పరిసరాలు క్లీన్‌గా ఉండాలి“ అనే నమ్మకంతో ప్రజలంతా ఈ ఆపరేషన్ క్లీన్ స్వీప్‌లో భాగస్వాములు కావాలి. అప్పుడే అంటువ్యాధుల బారిన పడకుండా, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలుగుతారు. అందరం కలిసి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక సరికొత్త రూపునిద్
ఇదే సమయంలో రాష్ట్రంలో ఎండల తీవ్రతపై వాతావరణ శాఖ ఒక ముఖ్యమైన హెచ్చరిక జారీ చేసింది. రాబోయే నాలుగు, ఐదు రోజుల పాటు ఎండలు చాలా తీవ్రంగా ఉండే అవకాశం ఉంది.
కాబట్టి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. వాతావరణ శాఖ అధికారులు ఇస్తున్న సూచనలను తప్పనిసరిగా పాటించాలి. ముఖ్యంగా మధ్యాహ్నం వేళల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడమేమంచిది.తగినజాగ్రత్తలుతీసుకుంటూ.. వడదెబ్బ బారిన పడకుండా మన ప్రాణాలను, మన కుటుంబాలను కాపాడుకుందాం గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకమైన లి“ఆపరేషన్ క్లీన్ స్వీప్“ (Operation Clean Sweep) కార్యక్రమాన్ని మాజీ మంత్రివర్యులు పత్తిపాటి పుల్లారావు ప్రారంభించడం జరిగింది.
మే 23 నుండి జూన్ 20 వరకు..లి అంటే దాదాపు నాలుగు వారాల పాటు సుదీర్ఘంగా ఈ ప్రత్యేక పరిశుభ్రత డ్రైవ్ కొనసాగనుంది. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.
పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వం మాత్రమే చేయాల్సిన పని కాదు.. ఇది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. “ఇది నా బాధ్యత.. నా ఊరు, నా పరిసరాలు క్లీన్‌గా ఉండాలి“ అనే నమ్మకంతో ప్రజలంతా ఈ ఆపరేషన్ క్లీన్ స్వీప్‌లో భాగస్వాములు కావాలి. అప్పుడే అంటువ్యాధుల బారిన పడకుండా, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపగలుగుతారు.
అందరం కలిసి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక సరికొత్త రూపొందించారు
ఎండ తీవ్రత ఎక్కువ ఉండటంతో అధికారులు సూచనలు పాటించాలని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు సూచించారు
ఇదే సమయంలో రాష్ట్రంలో ఎండల తీవ్రతపై వాతావరణ శాఖ ఒక ముఖ్యమైన హెచ్చరిక జారీ చేసింది. రాబోయే నాలుగు, ఐదు రోజుల పాటు ఎండలు చాలా తీవ్రంగా ఉండే అవకాశం ఉంది.
కాబట్టి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. వాతావరణ శాఖ అధికారులు ఇస్తున్న సూచనలను తప్పనిసరిగా పాటించాలి. ముఖ్యంగా మధ్యాహ్నం వేళల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడమే మంచిది. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ.. వడదెబ్బ బారిన పడకుండా మన ప్రాణాలను, మన కుటుంబాలను కాపాడుకుందాం

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులను కాలరాస్తున్నారు : వై.ఎల్ రామాంజనేయులు

## గిరిజన సమైక్య బలోపేతం కోసం కృషి చేస్తాం : ఏ.మారుతి వరప్రసాద్, షేక్. హుస్సేన్,

**జనసముద్రంన్యూస్, నరసరావుపేట, పల్నాడు జిల్లా, మే 23;**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులను కాలరాస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.ఎల్ రామాంజనేయులు అన్నారు. శనివారం సిపిఐ కార్యాలయంలో గిరిజన నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్విస్ బ్యాంకు లో ఉన్నటువంటి నల్లధనాన్ని పేద ప్రజలకు పంచి పెడతానని చెప్పి ప్రజల చేత జీరో అకౌంట్ తీయించి నీటికి ఒక్క రూపాయి ఎకౌంట్ లో జమ చేయ లేదని దుయ్యబట్టారు. ఎన్నికల్లో హామీలో భాగంగా పేద ప్రజలందరికీ నివేశన స్థలాలు ఇస్తానని చెప్పి ఇంతవరకు ఒక్క సెంటు స్థలం ఇవ్వలేదన్నారు. కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇస్తామని ఎస్టీలకు రుణ సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. గిరిజన సమాఖ్య ఏడు నియోజకవర్గాల్లో కమిటీలు




ఏర్పాటు చేసి, జిల్లా మహాసభను రూపొందించుకోవాలన్నారు. నిరంతరం గిరిజన సమస్యలను అధికారులకు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూడాలన్నారు. అల్లూరి సీతారామరాజు, ఏకలవ్యుడు, సేవాలాల్ మహారాజ్, చెంచులక్ష్మి లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

**గిరిజన సమాఖ్యకు అండగా నిలుస్తాం:**
పల్నాడు జిల్లాలో గిరిజన ప్రజలు ఎక్కువగా ఉన్నారని, గిరిజన సమాఖ్యను పోలోపేతం చేసే విధంగా అండగా నిలుస్తామని పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ అన్నారు. పేదల పక్షాన సిపిఐ నిరంతరం కృషి చేస్తుందని, ఆ దిశగానే గిరిజన కమిటీలో ఏర్పాటుకు తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమం అనంతరం పల్నాడు జిల్లా కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగింది. కన్వీనర్ గా బి. శ్రీను నాయక్, కమిటీ సభ్యులుగా కోయా శీను, వాకుడావతు శివుడు నాయక్, పాలపర్తి శ్రీనివాసరావు, రమావతు సురేష్ నాయక్, కేతావతు రంగనాయకులు, వాకుడావతు నాగేశ్వరరావు, సి.హెచ్ నాగరాజు, లక్ష్మా నాయక్, భూక్య నరసింహ నాయక్ తోపాటు 9మంది కమిటీ సభ్యులు, ఒకరిని కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన రాష్ట్ర నాయకులు జి. రవింద్ర, సీపీఐ సీనియర్ నాయకులు ఉప్పాలపాటి రంగయ్య తోపాటు వివిధ ప్రాంతాల్లో కు చెందిన గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత - మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యం: అన్నమయ్య జిల్లా పోలీసుల వినూత్న ప్రచార హోరు..





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మే 23:**
సమాజంలో మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, మత్తు పదార్థాలు లేని ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అన్నమయ్య జిల్లా పోలీసులు వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,. గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ‘సురక్షిత సమాజం - మనందరి బాధ్యత’ అనే నినాదంతో పోలీసులు ప్రజల్లో చైతన్యం నింపుతున్నారు. ఈ మేరకు పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతి గల్లీలోనూ ఆటోలకు ప్రత్యేక బ్యానర్లు కట్టి, లౌడ్ స్పీకర్ల ద్వారా నేరాల నివారణపై అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా నేటి యువతను పట్టి పీడిస్తున్న గంజాయి, డ్రగ్స్ వంటి అలవాట్ల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ “డ్రగ్స్ వద్దు బ్రో“ అంటూ యువతకు హితబోధ చేస్తున్నారు. గంజాయి వాడకం బ్రెయిన్‌ను దెబ్బతీయడమే కాకుండా, కుటుంబాలకు తీరని వేదన మిగిలిస్తుందని హెచ్చరిస్తున్నారు.
అదేవిధంగా, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటామని, అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎక్కడైనా గంజాయి అమ్మకాలు, జూదం, కోడి పందాలు, క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో 112 (పోలీస్ హెల్ప్ లైన్), 1930 (సైబర్ క్రైమ్), 1972 (గంజాయి హెల్ప్ లైన్) , మరియు 1098 (చైల్డ్ హెల్ప్ లైన్) వంటి నంబర్లను సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని కోరుతూ క్షేత్రస్థాయిలో సీఐలు, ఎస్ఐలు స్వయంగా పాల్గొని ఈ అవగాహన కార్యక్రమాలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.

# సముద్ర జీవ వైవిధ్య పరిరక్షణ అందరి బాధ్యత

- వన్యప్రాణి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్
- జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి





**మొగల్తూరు మే 23 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

తాబెళ్ళ సంరక్షణ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి వుండాలని శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ అన్నారు.

శనివారం ప్రపంచ తాబెళ్ళ దినోత్సవం పుష్కరించు కొని పేరుపాలెం బీచ్ లో అటవీ శాఖ సంరక్షించిన 55 ఆలివ్ రెడ్లీ తాబేలు పిల్లలను సముద్రంలోనికి వదిలే కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, జిల్లా అటవీ శాఖ అధికారి డి. ఎ. కిరణ్, యం ఆర్ ఒ కె. రాజ్ కిషోర్ లు సామూహికం గా 55 ఆలివ్ రెడ్లీ తాబేలు పిల్లలను పేరుపాలెం బీచ్ వద్ద సముద్రంలోనికి వదిలారు. వదిలిన తాబేళ్లు పిల్లలు సముద్రపు అలల వెంబడి సముద్రంలోకి సురక్షితంగా చేరుకున్నాయి. ప్రపంచ తాబేళ్ల దినోత్సవం లో భాగంగా "తాబెళ్లను ప్రేమిదాం" అనే అంశం పై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఆలివ్ రెడ్లీ తాబేళ్లు చాలా అరుదుగా కనిపించే జాతులలో ఒకటని అన్నారు. ఇటువంటి అరుదైన జాతులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు మీద ఉందని అన్నారు. సముద్ర తాబేళ్లను మరియు వాటి ఆవాసాలు అంతరించిపోకుండా

కాపాడుకోవటం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో వన్య ప్రాణి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అంతరించిపోతున్న మత్స్య సంపదను పెంపొందించాలని అందుకు అనుగుణంగా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కె.పి పాలెం, పేరుపాలెం బీచ్లను అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. బీచులను అభివృద్ధి చేసి సుందరీకరంగా తీర్చిదిద్ది నరసాపురం ను టూరిజం హబ్బు గా ఏర్పాటు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. టూరిజం అభివృద్ధి వలన గ్రామాలు అభివృద్ధి చెంది, ప్రజల తలసరి ఆదాయం పెరుగుతుందని అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి నిరుద్యోగ సమస్య నివారించవచ్చని అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అరుదుగా కనిపించే ఆలివ్ రెడ్లీ తాబేళ్ళు సంతతిని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే కాక ప్రజలపై కూడా ఉందని అన్నారు.

బియ్యపుతిప్ప నుంచి మోళ్ళపర్రు వరకు 18 కిలోమీటర్లు మేర తీరప్రాంతం వెంబడి 78 తాబెళ్ళు సముద్ర తీర ప్రాంతాలకు వచ్చి 8,620 గుడ్లు పెట్టాయని, వాటిలో కంపాస్ స్కీం క్రింద ఆలీవ్ రిడ్లీ డటిల్ కన్వర్జేషన్ స్కీం క్రింద పేరుపాలెం పెదమైనవారిలంక ప్రాంతాలలో తాబేళ్ల గుడ్ల సంరక్షణ కేంద్రా న్ని ఏర్పాటు చేసి వాటిని పొదిగించి నేటి వరకు 5164 తాబేళ్ల పిల్లలను సముద్రంలోనికి వదలడం జరిగిందని అన్నారు. ఇటువంటి అరుదైన జాతి ఒరిస్సా ప్రాంతంలోని ఎక్కువగా కనిపిస్తాయని, ప్రస్తుతం మన ఆంధ్రప్రదేశ్లో కూడా ఇటువంటి సంపద ఉండటం అదృష్టంగా భావించాలని అన్నారు. గుడ్ల ను సంరక్షించి సముద్రాలలో విడిచి పెట్టడం వలన 60 శాతం వరకు వీటి సంతత వృద్ధి చెందిందనిఅన్నారు. సముద్ర, మత్స్య సంపదను సంరక్షించుకోవడం వలన జాతీయ సంపదను పర్యవేక్షించుకున్న వారం అవుతామని అన్నారు. కళాశాల, పాఠశాల విద్యార్థులు, నెస్ట్ స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో బీచ్ లో ప్రతి శనివారం బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టటం జరుగుచున్నదని అన్నారు. బీచ్ ఒడ్డున పడవేసిన ప్లాస్టిక్, క్యారీ బ్యాగులు వంటి వ్యర్థాలను ఎప్పటికప్పుడు సేకరించి వాటిని బయటకు పంపడం జరుగుతుందని అన్నారు. దీనివలన సముద్రపు జలాలు కలుషితం కాకుండా ఉంటాయని అన్నారు. నరసాపురం తీరప్రాంతంలోని బీచ్ ల ను సుందరీకరణ చేసి టూరిజన్ని అభివృద్ధి చేయటం వలన గ్రామాలు అభివృద్ధి చెంది, యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ యం. కరుణాకర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె రాంప్రసాద్, స్పెస్ ఎన్జీవో కోఆర్డినేషన్ జీఎం కృష్ణారావు, టిడిపి ఇన్చార్జి నాయకులు రామరాజు, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# మదనపల్లిని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దుదాం

## ఆపరేషన్ క్లీన్ స్వీప్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మే 23:**

మదనపల్లి పట్టణాన్ని శాశ్వతంగా పరిశుభ్రంగా ఉంచేందుకు చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.

శనివారం ఉదయం మదనపల్లి పట్టణంలోని అనిబిసెంట్ కూడలి నుంచి బెంగళూరు రోడ్డు బస్ స్టాండ్ వరకు "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులతో కలిసి కలెక్టర్, జేసి స్వయంగా చెత్తాచెదారాలను తొలగిస్తూ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మదనపల్లి పట్టణంలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వచ్చే నాలుగు వారాలకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయనున్నట్లు చెప్పారు.

విజిబుల్ క్లీన్లీనెస్ లక్ష్యంగా కార్యక్రమాలు చేపడుతున్నామని, మున్సిపల్ సిబ్బంది, జిల్లా యంత్రాంగం, ప్రజలందరి భాగస్వామ్యంతో పరిశుభ్రమైన పట్టణంగా మదనపల్లిని తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

సోర్స్ సెగ్రిగేషన్, రేడియల్ స్పాట్స్ క్లీనింగ్, చెత్త నిర్వహణపై ప్రజల్లో అవగాహన పెంపొందించనున్నట్లు తెలిపారు. పరిశుభ్రత అనేది కేవలం ఉదయం చేసే పని కాదని, శాశ్వతంగా పరిశుభ్రతను కొనసాగించే బాధ్యత ప్రతి ఒక్కరిదని పేర్కొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలు, రోజువారీ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తూ బాధ్యతారహితంగా వ్యవహరించే షాపులు, హోటళ్లు, గృహ యజమానులకు ముందుగా అవగాహన కల్పించి హెచ్చరికలు జారీ చేస్తామని తెలిపారు. అయినప్పటికీ మార్పు రాకపోతే గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జరిమానాలు విధించడం, అవసరమైతే షాపులను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అమలులో జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక అధికారాలు ఉన్నాయని పేర్కొన్న కలెక్టర్, ప్రతి పౌరుడు పరిసరాల పరిశుభ్రతలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని కోరారు. ప్రజలందరూ సహకరిస్తే మదనపల్లిని ఆదర్శ పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దగలమన్నారు.

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ "ఆపరేషన్ క్లీన్ స్వీప్" ను డ్రైవ్ మోడ్‌లో అమలు చేస్తున్నామని తెలిపారు. మొదటి వారంలో ప్రజలకు అవగాహన కల్పించడం,పరిశుభ్రత పాటించేలా ప్రోత్సహించడం, నిబంధనలు ఉల్లంఘించే షాపులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. మదనపల్లి పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, మున్సిపల్ శాఖ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ ఫిర్యాదు చేసిన ఆగ్రో డీలర్‌పై గుర్తుతెలియని వ్యక్తుల దారుణ దాడి

- కళ్లలో కారం చల్లి విచక్షణారహితంగా దాడి
- పరిస్థితి విషమం.. ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స
- ఘటనపై ఆగ్రో డీలర్ల ఆందోళన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి, ఎమ్మిగనూరు, మే 23**

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలో ఆగ్రో డీలర్‌పై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఎమ్మిగనూరు మండలంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న శ్రీ మహాలక్ష్మి ట్రేడర్స్ దుకాణం యజమాని అయినటువంటి ఈడిగ రంగన్నపై కళ్లలో కారం చల్లి దుండగులు దారుణంగా దాడి చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, రంగన్న శుక్రవారం తన దుకాణంను మూసివేసి స్వగ్రామమైన కళుగొట్లకు వెళ్లే ప్రయత్నంలో ఉండగా మార్గమధ్యంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అడ్డగించి దాడికి పాల్పడ్డారు. ముందుగా పథకం ప్రకారం వారు తెచ్చుకున్న కారం ను ముందుగా రంగన్న కళ్లలో చల్లి, అనంతరం కర్రలతో విచక్షణారహితంగా దాడి చేసినట్లు సమాచారం.

దాడిని గమనించిన స్థానికులు మరియు అక్కడ ఉన్న కొందరు వెంటనే స్పందించి తీవ్రంగా గాయపడిన రంగన్నను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ప్రత్యేక చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది.

ఇటీవల ఎమ్మిగనూరు వ్యవసాయ కార్యాలయంలో ఏసీబీ అధికారులు నిర్వహించిన దాడుల నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. బాధితుడు రంగన్న తెలిపిన వివరాల ప్రకారం, వ్యవసాయ అధికారి శివశంకర్ తన వద్ద నుండి లంచం పేరుతో డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చినట్లు ఆరోపించారు.

ఆ ఒత్తిడిని తట్టుకోలేక రంగన్న చివరకు ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలోనే తనపై కక్ష సాధింపు చర్యల భాగంగానే ఈ దాడి జరిగి ఉండవచ్చని రంగన్న అనుమానం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఘటన వెనుక ఈ కుట్ర ఉందా అనే కోణంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

దాడి విషయం తెలిసిన వెంటనే పలువురు అగ్రికల్చర్ డీలర్లు, వ్యాపారులు మరియు స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని బాధితుడిని పరామర్శించారు. అవినీతిని బయటపెట్టిన వారిపై ఇలాంటి దాడులు జరగడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా బాధితులకు రక్షణ కల్పించాలని, నిజాలను బయటపెట్టే వారిపై ఒత్తిళ్లు, బెదిరింపులు ఆగాలని డీలర్లు కోరారు.

ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

ఈ ఘటన ఎమ్మిగనూరు వ్యవసాయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# పశువైద్యుల సలహా పాటించి పొలంలో గడ్డి విత్తనాలు సాగు చేయాలి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 23 :**

పీఎండీస్ (ప్రే మొనస్సూన్ డ్రై సౌయింగ్ ) పద్ధతిలో 30 రకాల విత్తనాలు పొలాలలో వేసి ఎరువులు ఉపయోగించుకోకుండా నేలను సమృద్ధి చేస్తే ఎండాకాలంలో పశువులకు తగిన పచ్చి మేపూ ఉచితంగా అందుతుందని ఏరియా వెటరినరీ ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఉమా అన్నారు. ఒంటిమిట్ట మండలంలో సుమారు 50 ఏకరాలలో ఈ విధానాన్ని అమలు చేసి, దాదాపు 162 మంది రైతులు పీఎండీస్ విత్తనాలు వేసుకున్నట్టు తెలిపారు.

రాచగుడిపల్లి గ్రామ సందర్శనలో కీలక రైతులు మాట్లాడుతూ పీఎండీస్ ద్వారా పొదలు ఇచ్చిన పశువులకు పాలదిగుబడి, వెన్న శాతం పెరిగిందని; పాలు 1 లీటర్‌కు రూ.80 వరకు మార్కెట్‌లో కురిసే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అలాగే ఎముకల పొడి కొనాల్సిన అవసరం తగ్గి, 30 రకాల గింజలతో ఉత్పన్నమైన గడ్డి పశువులకు అవసరమైన ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, లవణాలు అందిస్తున్నాయని చెప్పారు. స్థానిక రైతులు అన్నపూర్ణ, అరుణ తదితరులు సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్ ఉమా ప్రతి రైతు పీఎండీస్ విత్తనాలను వేయించి ఎండాకాల పశుగ్రాస్ కొరతను అధిగమించాలని, పశు సంవర్ధక శాఖ సహాయసంచాల ద్వారా మద్దతు అందించాలని సూచించారు. కార్యక్రమంలో కె.జె . రాణి ( వి ఎల్ ఓ), శేఖర్ మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

# 23 నెలల పాలన ప్రజాభివృద్ధి కార్యక్రమాలకే ప్రాధాన్యం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



**నెల్లూరు, మే 23, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి నెల్లూరు జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గంలో గత23 నెలల కాలవ్యవధిలో ప్రగతిశీల ప్రజాభివృద్ధి కార్యక్రమాలకే పెద్దపీట వేసినట్లు సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. ప్రజల సమస్యల పరిష్కార దిశగా ఆమె పెళ్ళ కూరు మండల కేంద్రంలో " ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి సమస్యలను తెలుసుకున్నారు. మీ సమస్యల పరిష్కారానికి నాది భరోసా అన్నట్టు ఆయా సమస్యలను సంబంధిత అధికారులకు అందించి సత్వర పరిష్కారాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పదేళ్ల లో కనీసం గోతులుగా మారిన రోడ్ల నిర్మాణాలపై గంటెడు మట్టి వేశారా! ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా అంటూ నిప్పులు చెరిగారు. రెండేళ్ల పాలనలోనే ఎంత అభివృద్ధి జరిగిందో గ్రామాలకు వెళ్లి చూడండని సూచించారు. ప్రతి పేదవాడికి ఇళ్ల పట్టాలు మంజూరుకు ఆదేశించారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడితోపాటు, అప్రకటిత విద్యుత్ కోతలు లేకుండా అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని హెచ్చరించారు. పల్లె పండుగ -1,2, కార్యక్రమాల కింద 35 కోట్ల నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసినట్లు వెల్లడించారు.

గృహ సముదాయాలు లేని నిరుపేదలను సర్వే ద్వారా గుర్తించి వారికి, ఇంటి స్థలాలు, ప్రభుత్వ గృహం మంజూరుకు కలెక్టర్, ముఖ్యమంత్రిని కోరనున్నట్లు తెలిపారు. వర్షాలు పడక ముందే పంట కాలువలు, చెరువుల మరమ్మతులు అన్నింటినీ యుద్ధ ప్రాదిపతికన పూర్తి చేయాలని ఇరిగేషన్ ఇంజనీర్లకు సూచించారు. ప్రజా దర్బార్ లో 40 రకాల సమస్యలపై ఫిర్యాదులు అందినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, తాసిల్దార్ హరికృష్ణ, పలువురు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమలలో టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ.





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 23 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల మండల టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సేవా కార్యక్రమం ఘనంగా జరిగింది. వేసవి తాపం నుండి ఉపశమనం పొందేందుకు శ్రీవారి సన్నిధికి విచ్చేసే భక్తులకు మరియు స్థానిక గ్రామస్తులకు సుమారు 3,000 మందికి చల్లని మజ్జిగను పంపిణీ చేశారు.

మండల టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నేలటూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. ఈ సేవా కార్యక్రమంలో గురజాల చంద్రావు, జంగం లక్ష్మణరావు, గుడివాడ అంజలీదేవి, వర్ధినీడి రంగ నాగలక్ష్మి, సవరం వాణి దుర్గ, మనుబోలు అరుణకుమారి, ఊదర్ల నాగమణి, కండవల్లి దివ్యవాణి, మనెల్లి పెంటయ్య, కాండ్రేగుల సత్యనారాయణ, కర్రీ శాంతి కుమారి, ఎర్రం శెట్టి కరుణ, షేక్ కరీమునిషా బేగం తదితర టైలర్ సోదర సోదరీమణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన అందరికీ, అలాగే విచ్చేసిన మీడియా మిత్రులకు అసోసియేషన్ అధ్యక్షులు ప్రత్యేక ధన్యవాదాలు మరియు అభినందనలు తెలిపారు. సమాజ సేవలో టైలర్స్ అసోసియేషన్ ఇలాగే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని నేలటూరి సత్యనారాయణ అన్నారు.

తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి

9494184136

fb/janasamudram

www.janasamudram.com

www.epaper.janasamudram.com

youtube / janasamudram.com

# అక్రమణభూముల పైచర్యలు చేపట్టాలి..!!



నెల్లూరు, మే 23,జనసముద్రము జిల్లా ప్రతినిధి

గూడూరు నియోజకవర్గ పరిధిలోని చిల్లకూరు మండలం కడివేడు ప్రాంత ప్రభుత్వ భూముల వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి, అక్రమాలపై బాధ్యులపై చర్యలు తీసుకుని భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని గూడూరు జనసేన పార్టీ నాయకులు గౌరవ ఎమ్మెల్యే పాశిం.కి వినతిపత్రం సమర్పించారు.

శనివారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి లీగల్ సెల్ మరియు జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర రావు మరియు గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ పిఓసి కె.మోహన్ కలిసి స్థానిక కూటమి ఎమ్మెల్యే కి విన్నవించారు.

ప్రత్యేకంగా గూడూరు నియోజకవర్గం లోని చిల్ల కూరు మండలం కడివేడు ప్రాంతంలో ఉన్న విలువైన ప్రభుత్వ భూములు మరియు ప్రజాప్రయోజనాల కోసం కేటాయించిన స్థలాలు అక్రమ ఆక్రమణలకు గురయ్యాయని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం మరియు అప్పటి రెవెన్యూ అధికారుల పాత్రపై పూర్తి స్థాయి విచారణ జరిపి, ముఖ్యంగా అప్పటి ఎంఆర్ఓ తహసీల్దార్ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. అక్రమ రికార్డులు, తప్పుడు పాస్‌బుక్, అనధికార మార్పులు జరిగి ఉంటే వాటిని రద్దు చేసి, ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాల కోసం వినియోగించాలని ఎమ్మెల్యే ని కోరారు. అలాగే భూముల పూర్తి సర్వే నిర్వహించి, అసలు హద్దులను గుర్తించి ప్రజలకు పారదర్శకంగా వివరాలు వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే దేవాదాయ శాఖకు సంబంధించిన అధికారులు అవకతవకులు, ప్రభుత్వ భూములు మరియు ఆలయ ఆస్తుల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండకూడదని, భవిష్యత్ తరాల ప్రయోజనాల కోసం వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని జనసేన నాయకుటఎలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సాయి కిరణ్, నవీన్ కుమార్, లతీఫ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# టీబీ పేషెంట్లుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి భరోసా




నెల్లూరు, 23, జనసముద్రం జిల్లా ప్రతినిధి

జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా, 'ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్' పథకం కింద నెల్లూరు జిల్లా వ్యాప్తంగా క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ముమ్మర చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాలో గుర్తించిన క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవడానికి అదనపు పోషకాహారం (న్యూట్రీషియన్ ప్రొటీన్ ఫుడ్) అందించేందుకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ , టీబీ కంట్రోల్ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ తెలిపారు..టీబీ పేషెంట్లకు నిక్షయ్ పోషణ లో బాగంగా అడిషనల్ న్యూట్రీషియన్ సపోర్ట్ అందించాల్సిందిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని కలిసి విన్నవించామన్నారుతమ విజ్ఞప్తి పై ఎంపీ తక్షణమే సానుకూలంగా స్పందించారన్నారు. .జిల్లాలో గుర్తించబడిన సుమారు 700 మంది క్షయ వ్యాధిగ్రస్తులలో, 400 మందికి 6 నెలల పాటు బలవర్ధకమైన ప్రోటీన్లు కలిగిన ఆహార పదార్థాల కిట్లను (అడిషినల్ న్యూట్రీషియన్ సపోర్ట్ కిట్స్) అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారన్నారు.. ఇందులో ఈ 400 మందిలో కోవూరు నియోజకవర్గానికి చెందిన 103 మంది క్షయ వ్యాధిగ్రస్తులందరికీ పూర్తిగా (100 శాతం) తన వంతుగాఈపోషకాహార (అడిషినల్ న్యూట్రీషియన్ సపోర్ట్ కిట్స్) కిట్లను అందజేస్తామని ఎంపీ తెలిపారన్నారు..ఈ సందర్భంగా జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు సోసైటీ తనవంతుగా ముందుకు రావాలని ఎంపీ సూచించారు.అలాగే టిబి పేషెంట్లందరూ పూర్తి కాలం చికిత్స తీసుకుని వ్యాధిని నయం చేసుకోవాలని తెలిపారన్నారు.. జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు మరియు రోగుల ఆరోగ్య పునరుద్ధరణకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇంత పెద్ద ఎత్తున ముందుకు రావడం పట్ల జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబీ కంట్రోల్ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నెల్లూరు పార్లమెంట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సమాజ భాగస్వామ్యంతోనే జిల్లాను టీబీ రహితంగా మార్చగలమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.ఎంపీని కలసిన వారిలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు విజయ్ కుమార్ ,శ్రావణ్ కుమార్,హరీష్ ఇతర అధికారులు ఉన్నారు.

# సప్లైస్, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు మెరుపు దాడులు

- హోటళ్లు, రెస్టారెంట్లలో ముమ్మర తనిఖీలు..
- నాణ్యత ప్రమాణాలు పాటించాలి..
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు..
- నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, వంట సామాగ్రి పరిశీలన..



నెల్లూరు, మే 23, జనసముద్రం జిల్లా ప్రతినిధి

ప్రజాఫిర్యాదుల పరిష్కర వేదిక లో వచ్చిన ఫిర్యాదుల మేరకు శనివారం జిల్లా పరిధలో గూడూరు పట్టణ, నేషనల్ హైవే వెంబడి హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార భద్రతా ప్రమాణాల అమలు, తూకాలు మరియు కొలతల ఖచ్చితత్వం, కమర్షియల్ గ్యాస్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, సివిల్ సప్లైస్ శాఖ మరియు లీగల్ మెట్రాలజీ శాఖ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి సంయుక్త తనిఖీలు నిర్వహించబడినవి.

ఈ సంయుక్త తనిఖీలలో హోటళ్లు మరియు రెస్టారెంట్లలో ఉపయోగిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, గడువు తేదీలు, నిల్వ విధానాలు, వంటశాలల పరిశుభ్రత, త్రాగునీటి సదుపాయాలు, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలను పరిశీలించారు.

అలాగే వినియోగదారులకు అందజేస్తున్న ఆహార పదార్థాలు ఆహార భద్రత మరియు ప్రమాణాల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు.

సివిల్ సప్లైస్ శాఖ అధికారులు, హోటళ్లు మరియు రెస్టారెంట్లలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు వాడుతున్నారా లేదా అని తనిఖీ చేశారు. లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు వాడుతున్న ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాలు మరియు కొలత పరికరాల ఖచ్చితత్వాన్ని పరిశీలించి, సంబంధిత ధృవీకరణ ముద్రలు ఉన్నాయా లేదా అనే విషయాన్ని నిర్ధారించి , అందులో ముద్రలేని కటాలను గుర్తించి కేసులను నమోదు చేశారు.

తనిఖీల సందర్భంగా పలు సంస్థలలో లైసెన్సులు, నమోదు ధృవపత్రాలు, ముడి పదార్థాల కొనుగోలు బిల్లులు మరియు నిర్వహణ రికార్డులను పరిశీలించారు. లోపాలు గుర్తించిన చోట్ల సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేయడంతో పాటు, తక్షణ సవరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఒక హోటల్ నందు వంటగది నందు ఎక్సపైరీ కాబడిన ప్యాకెట్లను గుర్తించి కేసు నమోదు చేసినారు. విద్యానగర్ సర్కిల్ నేషనల్ హైవే నందు కల హోటళ్ల నందు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులలోఆహార పదార్థములను ఉంచి ఫ్రిజ్ లలో నిల్వచేయరాదని ఆదేశించారు. ఫ్రిడ్జ్ లలో నిల్వవుంచిన మాంసాహారమును 15 కేజీ లను ధ్వంసము చేయడం జరిగింది . వివిధ దాబాలు రెస్టారెంట్లలో వంట గదులు అపరిశుభ్రముగా ఉండటం గుర్తించి ఒక రెస్టారెంట్ నకు ఇంప్రూవ్మెంట్ నోటీసు జారీచేసినారు.ముఖ్యముగా వంట గదులలో ఫ్లోరింగ్, సీలింగ్, గోడలు పరిశుభ్రముగా ఉండునట్లు ఆదేశించారు. ప్రతి దినము హోటల్ నందు వ్యాపారము ముగిసిన పిదప, హోటల్ ఇంచార్జ్ తమ సిబ్బంది చేత వంటగది, డైనింగ్ ఏరియా మరియు పరిసరాలను పూర్తిగాశు భ్రపరచుకోవలసినదిగా ఆదేశించడమైనది. అదే విధముగా ప్రభుత్వం వారిచే ఆమోదించబడిన గుర్తింపు పొందిన పెస్ట్ కంట్రోల్ సంస్థల చేత వారానికి ఒక సారి పూర్తి స్థాయిలో తమ హోటల్ ప్రాంగణము మొత్తం పెస్ట్ కంట్రోల్ చేయించవలసిన దిగా ఆదేశించడమైనది.

ప్రతి దినము వంటశాలలు శుభ్రముగా ఈగలు, ఎలుకలు, పురుగులు వంట ప్రదేశములో లేకుండా చూసుకోవాలి. లైసెన్స్ ఉన్న పెస్ట్ కంట్రోల్ సేవల్ని ఉపయోగించాలి మరియు రికార్డు మెయింటైన్ చేయాలి.ఆహార ప్రాంగణము మరియు రూపకల్పన : ఆహార తయారీ ప్రదేశం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ధూళి, చెత్త మొదలైనవాటిని తొలగించిన స్థితిలో ఉండాలి. నేలలు, గోడలు మరియు పైకప్పులు శు భ్రంగా మరియు హైజీనిక్‌గా ఉంచాలి, నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ సదుపాయము సక్రమముగా ఉండాలి, ఫ్లై క్యాచర్స్, నెట్లూ, డోర్ క్లోజర్స్ ఏర్పాటు చేయాలి.పరికరాలు మరియు కంటైనర్లు:

పరికరాలు తుప్పు లేకుండా, నాన్‌టాక్సిక్, శు భ్రపరచదగినవి మరియు ఫుడ్ గ్రేడ్ మెటీరియల్‌తో తయారైనవిగా ఉండాలి. వంట పరికరాలను శు భ్రంగా ఉంచాలి.నీటి సరఫరా:

కేవలం శుభ్రమైన మరియు తాగదగిన నీరు మాత్రమే ఆహార తయారీకి మరియు తాగడానికి వాడాలి.

ఆహార తయారీ:

ఆహారం శుభ్రమైన మరియు హైజీనిక్ పరిస్థితుల్లో మాత్రమే తయారుచేయాలి. భద్రతతో కూడిన ముడి పదార్థాలు మాత్రమే వాడాలి. ఆహారం కలుషితానికి గురికాకుండా కాపాడాలి. ఆహారాన్ని పూర్తిగా ఉడికించాలి.

ఆహార నిల్వ:ముడి ఆహార పదార్థాలు మరియు వండిన ఆహారాన్ని వేర్వేరుగా ఉంచాలి. నిల్వ ప్రదేశం శుభ్రంగా, పొడిగా మరియు పురుగుల నుంచి రక్షణ కలిగినదిగా ఉండాలి. మూత ఉన్న పాత్రలలో ఆహారం నిల్వ ఉంచాలి. వేడి పదార్థాలను తయారు చేసిన పిదప 60 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత తక్కువ కాకుండా వినియోగదారులకు వడ్డించాలి. దీనికిగాను తగిన ఏర్పాట్లను చేసుకోవాలి. చల్లని ఆహార ప్రదార్థములను తగు శీతలీకరణ ఉష్ణోగ్రతలో వినియోగదారులకు అందించాలి.

సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత:ఆహార కార్మికులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి. శుభ్రమైన యూనిఫామ్, గ్లోవ్స్, తలకప్పు ధరించాలి మరియు సబ్బుతో చేతులు కడుకునే సదుపాయాన్ని కల్పించాలి.వ్యర్థాల పారవేత:

మూత కలిగిన డస్ట్ బిన్స్ మాత్రమే ఉపయోగించాలి. చెత్తను క్రమం తప్పకుండా మరియు సురక్షితంగా పారవేయాలి.

రికార్డులనిర్వహణ:ముడిపదార్థాలు, సరఫరాదారులు, శుభ్రపరిచే షెడ్యూల్స్ వంటి విషయాల రికార్డులు నిర్వహించాలి.

లైసెన్స్FSSAI లైసెన్స్ ను హోటల్ నందు స్పష్టంగా ప్రదర్శించాలి. సిబ్బందికి ఫుడ్ సేఫ్టీ శిక్షణ అందించాలి. వినియోగదారుల ఫిర్యాదుల పుస్తకము ఉంచాలి మరియు స్పందించాలి.


ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజలకు సురక్షితమైన మరియు నాణ్యమైన ఆహారం అందించడం ప్రతి ఆహార వ్యాపార సంస్థ యొక్క బాధ్యత అని పేర్కొన్నారు.

ఆహార భద్రత, వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం ఇటువంటి సంయుక్త తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు నాణ్యతలేని లేదా అనుమానాస్పద ఆహార పదార్థాలు గమనించినట్లయితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. లీగల్ మెట్రాలజీ తరపున లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రమాదేవి రెండు రెస్టారెంట్ లపై కాటాలకు ముద్రలు లేవని రెండు కేసులు నమోదు చేసినారు.

ఈ తనిఖీలలో ఆహార భద్రత శాఖ తరపున అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జి. వెంకటేశ్వర రావు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ యన్ . మద్దులేటి, తూనికలు కొలతల శాఖ తరపున లీగల్ మెట్రోలాజి ఇన్స్పెక్టర్ రమాదేవి మరియు సివిల్ సప్లయిస్ శాఖ తరపున లక్ష్మి నారాయణ రెడ్డి,ఏ. యస్. ఓ పాల్గొన్నారు..

# పల్నాడులో 2 సీబీజీ ప్లాంట్లకు ఆమోదం

## కృతజ్ఞతలు తెలిపిన రొండి ఆంజినేయులు



రొండి ఆంజినేయులు (ఎంఏ,ఎల్ఎల్ బి)
వెల్దుర్తి మండలం క్లస్టర్ ఇంచార్జ్.

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, మే 23;

పల్నాడు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తూ రెండు ప్రాంతాల్లో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబిజి) ప్లాంట్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రెంటచింతల మండలం గోలి గ్రామంలో 20 టీపీడీ సామర్థ్యంతో 10 ప్లాంట్లు, రొంపిచర్ల మండలం విప్పర్ల గ్రామంలో 12 టీపీడీ సామర్థ్యంతో మరో ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 24 నెలల్లో ఉత్పత్తి ప్రారంభించేలా లక్ష్యాన్ని నిర్దేశించింది.

కూటమి ప్రభుత్వం రాగానే మాచర్ల నియోజక వర్గంలో సిబీజి ప్లాంట్ ఏర్పాటు చేయాలని మెయిల్ ద్వారా మెసేజ్ పెట్టిన తెలుగు దేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం క్లస్టర్ ఇంచార్జ్ రొండి ఆంజినేయులు (ఎంఏ, ఎల్ఎల్ బి) హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కొద్దిపాటి వర్షానికి అవస్థలు పడుతున్న వెంకట రెడ్డి పల్లి హరిజనులు

- సిసి రోడ్డు ప్రసాదించండి మహాప్రభు
- హరిజనులు ప్రత్యేక వేడుకోలు



రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మే 23

రైల్వే కోడూరు నియోజకవర్గ న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు మండలం వెంకటరెడ్డి గ్రామపంచాయతీ వెంకటరెడ్డి పల్లె హరిజనవాడ గ్రామ ప్రజలు రోడ్డు లేక నానా తిప్పలు పడుతున్నారు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి మరియు గ్రామీణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా వెంకట్ రెడ్డి పల్లె హరిజనవాడ రోడ్డు లేని దుర్భర పరిస్థితిని ప్రత్యేకంగా గుర్తించి సీసీ రోడ్ల రూపంలో అడవి తల్లి బాట రూపంలో రోడ్డు లేని దుర్భర పరిస్థితి నుండి విముక్తి కల్పించాలని వెంకట్ రెడ్డి పల్లె హరిజనుల అడవి తల్లి బాట ద్వారా పూల బాట వేసి సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపించి గ్రామస్తుల చెరగని ముద్ర ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హరిజనుల హృదయాలలో గుర్తుండిపోయే విధంగా రోడ్ల నిర్మాణం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కొనసాగాలని గ్రామస్తులు ప్రత్యేకంగా కోరుతున్నారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి విరాళం.



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
మే 23 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శనివారం జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు వేమూరి నాగ వెంకట అపర్ణ కుటుంబ సభ్యులు రూ.1,01,116/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో చెక్కు ద్వారా జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# పల్నాడులో 2 సీబీజీ ప్లాంట్లకు ఆమోదం

## గోలి లో ఏర్పాటు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపిన నవులూరి శివారెడ్డి



నవులూరి శివారెడ్డి,
మాజీ జై భారత్ నేషనల్ పార్టీ
మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి.

జనసముద్రంన్యూస్, రెంటచింతల మండలం, మే 23;

పల్నాడు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తూ రెండు ప్రాంతాల్లో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబిజీ) ప్లాంట్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రెంటచింతల మండలం గోలి గ్రామంలో 20 టీపీడీ సామర్థ్యంతో 10 ప్లాంట్లు, రొంపిచర్ల మండలం విప్పర్ల గ్రామంలో 12 టీపీడీ సామర్థ్యంతో మరో ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 24 నెలల్లో ఉత్పత్తి ప్రారంభించేలా లక్ష్యాన్ని నిర్దేశించింది. తన సొంత మండలమైన రెంటచింతల లోని గోలి గ్రామంలో ఏర్పాటు కు కృషి చేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి ఈ సందర్భంగా మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మరియు రమణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నవులూరి శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# చిన్నారుల్లో పెరుగుతున్న కంటి సమస్యలు.

## అప్రమత్తం కావాలంటున్న వైద్యులు



అన్నమయ్య జిల్లా ,జనసముద్రంన్యూస్, మే 23

ప్రతిఒక్కరూ కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవాలని వైద్యులు రహమత్ అలీఖాన్ మురళికృష్ణ సూచించారు. శనివారం పుంగనూరు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు కంటి పరీక్షలు చేసి కంటి జబ్బులకు చికిత్సలు అందించారు. అవసరమైన వారిని శస్త్రచికిత్సల కోసం ఎంపిక చేశారు. ప్రస్తుతం ఆహారపు అలవాట్లు జీవనశైలి మార్పుల వల్ల చిన్నపిల్లల్లో కూడా కంటి సమస్యలు పెరుగుతున్నాయని డాక్టర్ అలీఖాన్ తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు పోషకాహారం అందిస్తూ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్ మురళికృష్ణ సూచించారు. కార్యక్రమంలో చెంగా రెడ్డి, రామకృష్ణారెడ్డి, సుబ్రమణ్యం, వెంకటపతి, గణపతి తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram